# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక


RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com    epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక :160 | 08 శుక్రవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం







## రాజ్యాంగేతర శక్తిగా తమిళ గవర్నర్ వ్యవహారం

### ప్రజాతీర్పును గౌరవించకపోవడం అవమానం

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు

**హైదరాబాద్,మే7 నేషనలిస్ట్ వాయిస్**



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను ప్రజలు గెలిపిస్తూ తీర్పు ఇచ్చారని.. దానిని ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అగౌరవపరుస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్.. ప్రజా తీర్పును గౌరవించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో టీ పీసీసీ చీఫ్ మాట్లాడారు.

వివరాలు 2లో

## తమిళనాట మళ్లీ రిసార్ట్ రాజకీయాలు

- ఎమ్మెల్యేలను రిసార్టుకు తరలించిన ఎఐడిఎంకె
- అద్భుతం జరగోతోందన్న ఎఐడిఎంకె నేత అన్బళగన్

**చెన్నై,మే7 నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు రాజకీయ వేదికపై మళ్ళీ 'రిసార్టు రాజకీయాలు' వేడెక్కాయి. గత కొద్దిరోజులుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, ఎఐడిఎంకె త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు అన్బళగన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా ఒక 'అద్భుతం' జరగబోతోందని ఆయన వ్యాఖ్యానించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అన్బళగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'మాకు ప్రస్తుతం 118 మంది ఎమ్మెల్యేల మద్దతు లభిస్తోంది. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా ఇతర పక్షాల మద్దతు కూడా మాకు లభించబోతోంది' అని ఆయన పేర్కొన్నారు.

వివరాలు 2లో

## తండాలున్న ప్రాంతాల్లో ఇళ్ల సంఖ్య పెంచాలి: కోమటిరెడ్డి

**హైదరాబాద్,మే7 నేషనలిస్ట్ వాయిస్**



దేవరకొండ,ఆలేరు లాంటి ఎస్టీ జనాభా,తండాలు అధికంగా ఉన్న నియోజక వర్గాల్లో అదనపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటిని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. హిమాయత్ నగర్ హౌసింగ్ కార్పోరేషన్ భవనంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇందిరమ్మ ఇండ్లు,రెవెన్యూ సంబంధిత అంశాలపై జరిగిన సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వీరిఅధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రధాన అంశాలు ప్రస్తావించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి,తగు చర్యలకు అంగీకారం తెలిపారు.



02

## మహిళా సంగాలకు సీతక్క శుభవార్త

### వడ్డీలేని రుణాలు 5 నుంచి పది లక్షలకు పెంపు

### ఈ మొత్తలకు ప్రభుత్వమే వడ్డీల చెల్లింపు

### పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

## పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

- 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ
- బిఆర్ఎస్ నేతల విమర్శలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు
- రైతులు ఆర్గానికి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి
- వరంగల్ రైతుమేళాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**హనుమకొండ,మే7 నేషనలిస్ట్ వాయిస్**



బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశారని చెప్పారు. రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. గురువారం హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు వరంగల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు.

## 12న అసోంలో ప్రభుత్వ ఏర్పాటు

**గౌహతి,మే7 నేషనలిస్ట్ వాయిస్**

అస్సాంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ఘన విజయం సాధించింది. దీంతో అక్కడ వరుసగా మూడో సారి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రానుంది. మే 12న బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కొలువుదీరనుందని అస్సాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి కోటా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతో పాటు, పలువురు కేంద్ర మంత్రులు, బిజెపి పాలిత ముఖ్య మంత్రలు, డిప్యూటీ సిఎంలు హాజరుకానున్నారు. గౌహతి లోని ఖానాపారాలోని వెటర్నరీ ఫీల్డ్ అంటే ప్రతిష్టాత్మక వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని ఆయన తెలిపారు. కాగా, సిఎంగా మూడోసారి హిమంతబిశ్వ శర్మ ప్రయాణస్వీకారం చేయనున్నారు.

## ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- గృహ విప్లవం, రెవెన్యూ సంస్కరణలతో నవశకానికి శ్రీకారం
- అదనపు ఎమ్మార్వోల నియామకం
- ఏ చిన్న పొరపాటు జరిగిన ఉపేక్షించేది లేదు
- ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్ష
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




02

## భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు

- పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మే 7 నేషనలిస్ట్ వాయిస్**

అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు.

వివరాలు 2లో




## మద్దతు లేఖలే అసలు సమస్య

- మెజార్టీ కోసం ప్రయత్నించని విజయ్
- గతంలోనూ అనేక రాష్టాల్లో ఇదే సమస్య
- గవర్నర్ల విచక్షణ మేరకు నిర్ణయాలు

**చెన్నై,మే7 నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాట రాజకీయ అనిశ్చితి నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. స్పష్టమైన మెజార్టీ లేక తిప్పలు పడుతోంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. అయితే, గతంలోనూ పలు రాష్టాల్లో హంగ్ వచ్చినప్పుడు. గవర్నర్ ఆదేశాలతో మైనార్టీ ప్రభుత్వాలు ఏర్పడిన సందర్భాలున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రిని నియమించే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. ఒకవేళ హంగ్ ఏర్పడితే.. గవర్నర్ తన విచక్షణ మేరకు వ్యవహరించి సరైన అభ్యర్థిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారు. అలా గత దశాబ్దంన్నర కాలంలో ఐదు రాష్ట్రాల్లో ఇలాంటి మైనార్టీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి.



## సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం

- అభివృద్ధి లేకుంటే సంక్షేమం లేదు
- రిఫార్మ్స్, ఇన్నోవేషన్, డెలివరీ చాలా ముఖ్యం
- వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్ప
- రాష్టాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాం
- కలెక్టర్ల సమిష్టి కృషితోనే సమస్యలకు పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

# బెంగాల్ అసెంబ్లీ రద్దు

**కోల్‌కతా,మే7 నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. రాజీనామా చేసేది లేదని ఇటీవల మమతా బెనర్జీ ప్రకటించారు. దీంతో ఈ చర్య అనివార్యమయ్యింది. లేకుంటే రాజ్యాంగ పరంగా చిక్కులు వచ్చేవి. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బీజేపీకి కట్టబెట్టారు. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేపీ అగ్రనేతలు ముహూర్తం ఖరారు చేశారు. మే 9వ తేదీ ఉదయం10 గంటలకు ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ప్రకటించారు.రోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై ఘన విజయం సాధించిన సువేందు అధికారిని ముఖ్యమంత్రిగా నియమిస్తారనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు విలన్ ఈసీ అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదంటూ ఆమె భీష్మించుకున్నారు. బెంగాల్ అసెంబ్లీ కాలపరిమితి గురువారంతో ముగిసింది. అయినా సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో గత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రకటించారు.

మొదటిపేజీ తరువాయి

# రాజ్యాంగేతర శక్తిగా తమిళ గవర్నర్ వ్యవహారం

108 స్థానాలు గెలిచి సింగిల్ లా÷-జ్గ÷స్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించక పోవడం దురదృష్టకరమని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు.గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు. గవర్నర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు.. ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయనే అనుమానం తనకు కలుగుతుందన్నారు. సింగిల్ లా÷-జ్గ÷స్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్‌తోపాటు ఎస్ఆర్ బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా? లేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించాలనే ఉద్దేశపూర్వకంగా ఆయన ఇలా చేస్తున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోందని టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన.. దానిని అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందంటూ బీజేపీపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా టీవీకే పార్టీకి అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాదృచ్ఛికం కాదు.. కుట్ర రాజకీయాల్లో భాగమే అంటూ గవర్నర్ తీరును ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ ఎండగట్టారు. విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టి చేతులతో తిరిగి రావడం చూస్తే గవర్నర్.. రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోందని వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామ మాత్రమే.. విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం చేయడమేనని ఈ సందర్భంగా గవర్నర్ తీరును ఆయన ఎండగట్టారు. కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే.. వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ పదవి రాజ్యాంగ పదవి.. దాన్ని బీజేపీ రాజకీయ పావుగా వాడుకుంటే దేశంలో ఫెడరల్ వ్యవస్థకే ప్రమాదమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# తమిళనాట మళ్లీ రిసార్ట్ రాజకీయాలు

ప్రభుత్వ ఏర్పాటు దిశగా పావులు కదుపుతున్న ఎఐడిఎంకె, తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే రాష్ట్రంలో క్యాంప్ రాజకీయాలు మొదలయ్యాయి. సీనియర్ నేతల పర్యవేక్షణలో సుమారు 27 మంది ఎమ్మెల్యేలు పుదుచ్చేరిలోని ఒక ప్రైవేట్ రిసార్టుకు చేరుకున్నారు. సీవీ షణ్ముగం నేతృత్వంలో మిగతా ఎమ్మెల్యేలను మరొక రహస్య ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. తమ ఎమ్మెల్యేలపై ఒత్తిడి రాకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అన్బళగన్ చెప్పిన ఆ 'అద్భుతం' ఏ రూపంలో ఉండబోతోంది? అనేది హాట్ టాపిక్ గా ఉంది.

మొదటిపేజీ తరువాయి

# మహిళా సంగాలకు సీతక్క శుభవార్త

**హైదరాబాద్,మే7 నేషనలిస్ట్ వాయిస్**

మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. అప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించారు.మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళలకు బ్యాంకు రుణాలుగా అందిస్తున్నట్లు మంత్రి సీతక్క వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని రూ. పది వేల లోన్ ద్వారా లభించేవి కాదన్నారు. ఇప్పుడు అదే మహిళలకి బ్యాంకులు లక్షలాది రూపాయలు లోన్ రూపంలో అందిస్తున్నాయని వివరించారు. పేదరికం వల్లే తాను నక్సలైట్లలో చేరానని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేసుకున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడి కారణంగా సామాన్యులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధ చూడ లేక తాను తుపాకీ పట్టానని వివరించారు. ఆ అనుభవంతోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు కల్పించాలనే సంకల్పంతో తాము పని చేస్తున్నామని మహిళా స్వయం సహాయక బృందాలకు మంత్రి సీతక్క తెలిపారు.

# భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు

మొదటిపేజీ తరువాయి

గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మే 7 నేషనలిస్ట్ వాయిస్**

ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు. పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. పథకం కింద పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి, రాష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో జరుపుతున్న సమీక్షలో భాగంగా గురువారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇన్ ఛార్జి మంత్రి ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్, వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులపై స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించాలని, జిల్లా స్థాయిలో అధికారయంత్రాగమంతా సమన్వయంతో పనిచేస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు. ఒదిరమ్మ ఇండ్ల పథకం అమలులో అత్యధిక శాతం అధికారాలను కలెక్టర్లకే దఖలు పరిచామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఒకసారి ప్రొసీడింగ్స్ ఇచ్చి, మొదటి బిల్లు వారి ఖాతాల్లో జమ అయిన లబ్దిదారులందరికీ తదుపరి విడతల బిల్లులన్నిటిని సకాలంలోనే విడుదలయ్యేలా చూడాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా, పూర్తి పారదర్శకంగా జవాబుదారీ తనంతో పనిచేస్తూ అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలని ఈ విషయంలో ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సేకరించి పూర్తి స్థాయిలో వినియోగించకుండా మిగిలి ఉన్న భూముల్లో అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజురైనా వివిధ కారాణలతో నిర్మాణాలను పూర్తి చేయని వారికి కూడా వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్లు పూర్తి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని, లబ్దిదారులు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని , ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణపు పనులు ఏ స్థాయిలో ఉన్నా, ఈ నెల 20 వ తేదీలోగా లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన పేదలనే లబ్దిదారులగా ఎంపిక చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ కార్యాలయాలన్నింటిని ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నెలకొల్పేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో, అవసరానికి అనుగుణంగా, అదనంగా మరో తహశీల్దార్‌ను నియమించనున్నా మని మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్నభూ వివాదాల సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమన్నారు. ఈ దిశలో మరింత వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అటవీ, రెవెన్యూ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా రెవెన్యూ విభాగంలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చి ఆర్డీవోలకు విస్తృతమైన అధికారాలు కల్పించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా, ఇతర ప్రయోజనాలకు వీటిని వినియోగిస్తే అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ పరిపాలనను బలోపేతం చేయడంలో భాగంగా సర్వే, సెటిల్మెంట్స్ మరియు భూ రికార్డుల శాఖ ద్వారా సమగ్ర సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పేదలకు న్యాయం జరిగేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# మద్దతు లేఖలే అసలు సమస్య

రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రిని నియమించే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. ఒకవేళ హంగ్ ఏర్పడితే.. గవర్నర్ తన విచక్షణ మేరకు వ్యవహరించి సరైన అభ్యర్థిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారు. అలా గత దశాబ్దంన్నర కాలంలో ఐదు రాష్ట్రాల్లో ఇలాంటి మైనార్టీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. ఇటీవలి కాలంలో ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నదంటే మహారాష్ట్రలోనే..! 2019లో దాదాపు 34 రోజుల పాటు అక్కడ హైడ్రామా నడిచింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై వచ్చిన విభేదాల కారణంగా దశాబ్దాల నాటి భాజపా-శివసేన కూటమి విచ్ఛిన్నమైంది. అనంతరం అప్పటి అవిభజిత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత అజిత్ పవార్.. తన చిన్నాన్న శరద్ పవార్‌తో విభేదించి భాజపాతో చేతులు కలిపారు. అజిత్ వర్గం మద్దతు తీసుకుని ప్రభుత్వ ఏర్పాటుకు భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్ ముందుకొచ్చారు. గవర్నర్ ఇందుకు సమ్మతించడంతో ఆ ఏడాది నవంబరు 23న ఫడణవీస్ సీఎంగా.. అజిత్ డిప్యూటీగా ప్రమాణం చేశారు. కానీ, ఈ ప్రభుత్వం మూడు రోజులకే కుప్పకూలింది. వ్యక్తిగత కారణాలతో భాజపాకు గుడ్‌బై చెప్పిన అజిత్ పవార్.. తిరిగి శరద్ పవార్ వద్దకు చేరుకున్నారు. అనంతరం అనూహ్యంగా కాంగ్రెస్, నాటి అవిభజిత శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కలిసి 'మహా వికాస్ అఘాడీ'గా ఏర్పడ్డాయి. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో ఈ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. 288 శాసనసభ స్థానాలున్న ఆ ఎన్నికల్లో భాజపాకు 105, శివసేనకు 56, ఎన్సీపీకి 54, కాంగ్రెస్‌కు 44 సీట్లు వచ్చాయి. 2018లో దక్షిణాది రాష్ట్రం కర్ణాటకలోనూ ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో మొత్తం 222 శాసనసభ స్థానాలుండగా.. ఆ ఎన్నికల్లో భాజపా 104 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్‌కు 80, జేడీఎస్‌కు 37 సీట్లు దక్కాయి. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 113 సీట్ల మెజార్టీ మార్క్ ఎవరికీ రాలేదు. దీంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ నాటి గవర్నర్ వాజూభాయ్ వాలా.. భాజపా నేత యడియూరప్పను ఆహ్వానించారు. ఫలితంగా ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరడంతో బలపరీక్ష అనివార్యమైంది. భాజపాకు సంఖ్యాబలం లేకపోవడంతో విశ్వాసపరీక్షకు వెళ్లకుండానే మూడు రోజులకే యడియూరప్ప ప్రభుత్వం కూలిపోయింది. అనంతరం కాంగ్రెస్, జేడీఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. గోవాలో 40 శాసనసభ స్థానాలుండగా.. 2017లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కలేదు. కాంగ్రెస్ 17, భాజపా 13 సీట్లు గెలుచుకున్నాయి. అతిపెద్ద పార్టీగా అవతరించిన కాంగ్రెస్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానిస్తారని అంతా భావించారు. అయితే, అనూహ్యంగా నాటి గవర్నర్ మృదులా సిన్హా.. భాజపా నేత మనోహర్ పారికర్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించారు. అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిర్వహించగా.. చిన్న పార్టీల మద్దతుతో నాడు భాజపా సర్కారు గట్టెక్కింది. అదే ఏడాది (2017) మణిపుర్‌లో ఇదే తరహా పరిస్థితులు చోటుచేసుకున్నాయి. నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ 28, భాజపా 22 సీట్లు గెలుచుకున్నాయి. ఆ సమయంలో చకచకా పావులు కదిపిన భాజపా.. చిన్న పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడింది. మెజార్టీ చూపించడంతో నాటి గవర్నర్ నజ్మా హెప్తుల్లా ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించారు. దీంతో బీరేన్ సింగ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. మణిపుర్‌లో మొత్తం 60 శాసనసభ స్థానాలున్నాయి. దేశ రాజధాని దిల్లీలో 70 శాసనసభ స్థానాలుండగా.. 2013లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కలేదు. 31 సీట్లతో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆమ్ ఆద్మీ పార్టీకి 28, కాంగ్రెస్‌కు 8 సీట్లు దక్కాయి. నాడు సంఖ్యాబలం లేకపోవడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు భాజపా ముందుకు రాలేదు. ఆ తర్వాత గవర్నర్.. ఆమ్ ఆద్మీ పార్టీని ఆహ్వానించారు. దీంతో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో మైనార్టీ ప్రభుత్వం ఏర్పాటైంది. నాడు ఆయనకు కాంగ్రెస్ వెలుపలి మద్దతు ప్రకటించింది. అయితే, ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు నిలవలేదు. 49 రోజుల తర్వాత కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో దిల్లీలో రాష్ట్రపతి పాలన ఏర్పడింది. ఆ తర్వాత 2015లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా.. ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించింది.

# సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి,మే7 నేషనలిస్ట్ వాయిస్**

అభివృద్ధి లేకుంటే సంపద లేదని.. సంపద లేకుంటే సంక్షేమం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మనం అందించే సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ గురువారం సచివాలయంలో జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. అధికారులు సమష్టిగా పనిచేసి.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ప్రజాసమస్యలను వందశాతం పరిష్కరించాలని మార్గనిర్దేశర చేశారు. వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్పుగా వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్ హయాంలో కేందప్రభుత్వం నుంచి రావాల్సిన స్కీముల నుంచి రూ. 10వేల కోట్లు డైవర్ట్ చేశారని ధ్వజమెత్తారు. దీంతో వారు డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. రూ.1,30000 వేల కోట్లు అప్పులు చెల్లించకుండా ఉంచేశారని మండిపడ్డారు. ఏపీని పునఃనిర్మిస్తామని తాను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. రిఫార్మ్, ఇన్నోవేషన్, డెలివరీ అనేది చాలా ముఖ్యమని చెప్పుకొచ్చారు. అందరి సహకారంతో రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వచ్చిందని.. ఇది సమష్టి విజయమని ఉద్ఘాటించారు. ఈ అవార్డు తనకు బాధ్యతతో కూడినది అని.. నిజానికి ఇలాంటి అవార్డులు పాజిటివ్ మూడ్ క్రియేట్ చేస్తాయని వ్యాఖ్యానించారు. మీ అందరి సహకారంతోనే తనకు ఈ అవార్డు వచ్చిందని అన్నారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారని? ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారనే దానికి ఈ అవార్డు ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామస్థాయి అధికారి వరకు పనిచేయడం వల్లే ఈ అవార్డు దక్కిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను ఏపీకి తీసుకురాగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకువచ్చామని చెప్పుకొచ్చారు. గ్రీన్‌ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు రూ.23లక్షల కోట్ల ఎంవోయూలు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే జరిగిన ఎంవోయూల ద్వారా 24లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. దేశంలోని అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయని వెల్లడించారు. వారానికో కంపెనీ తీసుకొస్తున్నామని.. రోజుకో శంకుస్థాపన చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు రెండు జిల్లాల నుంచి కొత్తగా కలెక్టర్‌లు వచ్చారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల మ్యాండేట్ నిన్న కూడా చూశామని... సరిగా పనిచేయకపోతే ప్రజలు ఆదరించరని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనారోగ్యం కారణంగా ఈ సమావేశానికి రాలేకపోయారని... తాము ఇద్దరం కలిసి ఇచ్చిన హామీలు నేరవేర్చాల్సి ఉంటుందని చెప్పారు.

# ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచండి

- మిల్లర్లు వేగంగా అన్లోడ్ చేసుకోవాలి
- రానున్న 15 రోజులు అప్రమత్తంగా ఉండాలి
- హమాలి, రవాణాకు మరిన్ని ఏర్పాట్లు
- తాలు, తరుగు పేరిట కొర్రీలు వద్దు
- పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని, రానున్న 15 రోజులు అప్రమత్తంగా ఉండాలని, మిల్లర్లు వేగవంతంగా ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలనిరాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో పెద్ద మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్రాల్లో ముందు నుంచే సిద్ధమవ్వాలని అన్నారు. సమస్య ఎక్కువగా ఉన్న కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లు పై ముందుగా దృష్టి సారించాలని తెలిపారు. స్థానిక హమాలీలకు ప్రాధాన్యత ఇస్తూ వారితో మాట్లాడి హమాలీ కొరత పరిష్కరించాలని తెలిపారు. అవసరమైతే నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల నుండి హమాలీలను మాట్లాడుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వారికి ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అందించాలని అన్నారు. ధాన్యం రవాణా కోసం మరో 200 అదనపు వాహనాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొన్న ధాన్యాన్ని వెంటనే కేంద్రాల నుండి మిల్లులు, స్టోరేజీ కేంద్రాలకు తరలించాలని అన్నారు. మిల్లర్లకు అన్ని విధాలా సహకరిస్తామని, తాలు, తరుగు పేరుతో ధాన్యం కొనుగోళ్లలో కొర్రీలు పెట్టవద్దని అన్నారు. రైతులకు చెల్లింపు ప్రక్రియలో ఆలస్యం చేయవద్దని ఆదేశించారు. అన్ని శాఖలు మిషన్ మోడ్ లో పనిచేస్తూ రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్






చిత్ర మిశ్రా మాట్లాడుతూ రానున్న 15 రోజులు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో టీం సిద్ధంగా ఉండాలని తెలిపారు. కొనుగోళ్లు, రవాణా ప్రక్రియలో ఎక్కడా ఆలస్యం చేయవద్దని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర, రమేష్ బాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెరువు పూడికతీత పనులను పరిశీలించిన : ఎంపీడీఓ ...

**ఏర్గట్ల, మే 7, నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల మండల కేంద్రంలోని ముసలమ్మకుంట చెరువులో సాగుతున్న ఉపాధి హామీ పూడికతీత పనులను ఎంపీడీఓ వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పని జరుగుతున్న తీరును పరిశీలించిన ఆయన, మండుతున్న ఎండల దృష్ట్యా కూలీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వేసవి తీవ్రత దృష్ట్యా కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉదయం 6 గంటలకే పని ప్రారంభించి 10 గంటల కల్లా ముగించుకోవాలని ఎంపీడీఓ స్పష్టం చేశారు. పని ప్రదేశంలో కూలీలకు నీడతో పాటు, చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని పంచాయతీ, ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు హాజరు కావాలని, వరుసగా గైర్హాజరైతే నిబంధనల ప్రకారం జాబ్ కార్డులను తొలగిస్తామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మద్దిశెట్టిని పరామర్శించనున్న జాతీయ నాయకులు

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**



విజయవాడలోని యూనియన్ ప్రైవేట్ హాస్పిటల్లో ఈనెల 3వ తేదీన మద్దిశెట్టి సామేలు మెడపై ఉన్న కణితి గడ్డకు శస్త్రచికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం విశ్రాంతిలో ఉన్న ఆయనను పరామర్శించేందుకు పలువురు జాతీయ నాయకులు రానున్నారు.ఈనెల 18వ తేదీన కర్ణాటకకు చెందిన 1. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు డాక్టర్ చిన్న రాము, 2. భారత ప్రభుత్వ మాజీ సలహాదారు, ఫెర్టిలైజర్స్ & కెమికల్స్ మాజీ మంత్రి, ఉత్తరాఖండ్‌కు చెందిన రామ్ కుమార్ వాలియా 3. మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు, ఎన్సీపీ పార్టీ జాతీయ నాయకులు4. పార్థ్ పవార్ మరియు ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి. ఎన్ వై సి జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ మద్దిశెట్టి సామేలు ని పరామర్శించనున్నారు.

# వంశపారంపర్య క్యాన్సర్లలకు సోమాజిగూడ యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో టార్గెటెడ్ థెరపీ , ఇమ్యునోథెరపీ వంటి చికిత్స అందుబాటులో ఉన్నాయి

ఆంకాలజిస్ట్ మరియు హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ మరియు హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల మాట్లాడుతూ "ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల తీరులో మనం ఒక గణనీయమైన మార్పును చూస్తున్నాము . పొగత్రాగనివారు మరియు యువకులు అధిక సంఖ్యలో ఈ వ్యాధి బారిన పడుతున్నారు . జన్యుపరమైన కారకాలు , ముఖ్యంగా వంశపారంపర్య క్యాన్సర్లలో కీలక పాత్ర పోషిస్తాయి . ఎన్.జి.ఎస్ మరియు పీసీర్ వంటి అధునాతన రోగ నిర్ధారణ పద్ధతులు , అలాగే టార్గెటెడ్ థెరపీ మరియు ఇమ్యునోథెరపీ వంటి చికిత్సల రాకతో మనం ఇప్పుడు మరింత వ్యక్తిగతీకరించిన మరియు ప్రభావవంతమైన చికిత్సా విధానాలను అందించగలుగుతున్నాము . ముఖ్యంగా సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తుగా స్క్రీనింగ్ చేయడం వల్ల , లక్షణాలు కనిపించక ముందే ప్రమాదంలో ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు . తద్వారా చికిత్స ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయి." అని అన్నారు . అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్కు చికిత్సా విధానాలు సాంప్రదాయ కీమోథెరపీని దాటి అభివృద్ధి చెందాయి . నేడు టార్గెటెడ్ థెరపీ మరియు ఇమ్యునోథెరపీ అనేవి మనుగడ రేట్లను మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా రోగులకు కొత్త ఆశను అందిస్తున్నాయి . టార్గెటెడ్ థెరపీ నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనాలపై దృష్టి సారిస్తుంది . అయితే ఇమ్యునోథెరపీ క్యాన్సర్ కణాలతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది . ఒకప్పుడు సాంప్రదాయ చికిత్సా పద్ధతులు పరిమితంగా ఉన్న అధునాతన దశలలో ఈ చికిత్సలు ప్రత్యేకంగా మన సోమాజిగూడ యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో అందుబాటులో ఉన్నాయి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో . శ్రీధర్ రావు , నాగార్జున , బాల కృష్ణ పాల్గొన్నారు .




# ఏర్గట్ల మండలంలో గాలివాన బీభత్సం..

**ఏర్గట్ల, మే 7 నేషనలిస్ట్ వాయిస్ ( ప్రతినిధి )**

ఏర్గట్ల, : మండలంలో గురువారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా సీన్ మార్చేసింది. పొద్దుటి దాకా ఎండతో సెగలు పుట్టించిన భానుడు.. సాయంత్రం అయ్యేసరికి చల్లబడ్డాడు. ఆకాశం నిండా మబ్బులు కమ్మి, ఉరుములు మెరుపులతో గాలివాన దంచికొట్టింది.భారీగా వీచిన ఈదురు గాలులకు మండలంలోని పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి. అకస్మాత్తుగా వచ్చిన గాలివానకు జనం బెంబేలెత్తిపోయారు. వాహనదారులు ఎక్కడికక్కడే ఆగిపోయి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకున్నారు.గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మండల ప్రజలకు, ఈ వర్షం కాస్త ఉపశమనాన్ని ఇచ్చింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.




# తుమ్మల యుగంధర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నల్లమోతు గింజల

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తనయుడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ని ఖమ్మంలోని మంత్రి క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహా రెడ్డి మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య



# ఎల్. ఆర్. ఎస్.ఫీజు చెల్లింపులపై 25% రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం (LRS – 2020) కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. LRS పెండింగ్ దరఖాస్తులపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ఫీజు, ఇతర ఛార్జీల చెల్లింపుపై 25 శాతం రాయితీ (=వమ్ఫ్వ) ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 131 జారీ చేసిందని పేర్కొన్నారు. 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకుని, ఇంకా ఫీజు చెల్లించని వారు లేదా పాక్షికంగా చెల్లించిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. 25 శాతం ఫీజు రాయితీ కేవలం మే 1, 2026 నుండి జూలై 31, 2026 వరకు చెల్లించే వారికి మాత్రమే వర్తిస్తుందని, ఈ రాయితీ ద్వారా ప్లాట్ యజమానులు తక్కువ మొత్తంతో తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవచ్చని పేర్కొన్నారు. క్రమబద్ధీకరణ వల్ల భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు, బ్యాంక్ రుణాలు, నిర్మాణ అనుమతులు పొందడం సులభతరమవుతుందని తెలిపారు. LRS-2020 దరఖాస్తుదారులు గడువులోపు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించి, ప్రభుత్వం కల్పించిన ఈ భారీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్ఆర్ఎస్ రాయితీ పై దరఖాస్తుదారులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జమ్మికుంట చొప్పదండి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లు ఎల్ఆర్ఎస్ రాయితీ పథకంపై హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో కరీంనగర్ హుజురాబాద్ జమ్మికుంట చొప్పదండి మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ తదితరులు విభాగాల అధికారులు పాల్గొన్నారు.




# విద్యుత్ భద్రత అనేది కేవలం శాఖ బాధ్యత మాత్రమే కాదు

- అది ప్రతి పౌరుడి బాధ్యత
- నాణ్యమైన విద్యుత్ సేవలను అందించే లక్ష్యంతో
- విద్యుత్ ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు వెళ్దాం

**నేషనలిస్ట్ వాయిస్ మే 07, పినపాక ప్రతినిధి.**

A.E మణిదీప్... అశ్వాపురం : ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా మల్లెలమడుగు గ్రామంలోని రైతు వేదికలో జరిగిన విద్యుత్ భద్రత అవగాహన సదస్సులో అశ్వాపురం విద్యుత్ శాఖ ఏఈ మణిదీప్ అక్కడి రైతులు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ భద్రత ప్రమాణాలపై పూర్తి అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని విద్యుత్ భద్రత అనేది కేవలం శాఖ బాధ్యత మాత్రమే కాదని అది ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారి తీయవచ్చునన్నారు. విద్యుత్‌కు సంబంధించిన ఏ ప్రమాద సూచన గమనించినా ఆలస్యం చేయకుండా వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రోజు 24 గంటలు అందు బాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్ 1912కు వెంటనే సంప్రదించాలని వినియోగదారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది మరియు రైతులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# వాటర్ ట్యాంక్ దగ్గర పైపులైను రిపేరు చేపిస్తున్న సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

గురువారం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పాత వాటర్ ట్యాంక్ వద్ద పైప్లైన్ రిపేరు పనులు చేపిచ్చడం జరుగుతుంది మరియు వాటర్ ట్యాంక్ మెట్లను పరిశీలించిడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# పీఎం సూర్య ఘర్, పీఎం కుసుం పథకం సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్ ఈ రామ్మోహన్ ప్రజా పాలనలో రైతులకు సోలార్ విద్యుత్ పై అవగాహన

**శంషాబాద్, మే7. నేషనలిస్ట్ వాయిస్ .**

ప్రధానమంత్రి సూర్య ఘర్, పీఎం కుసుం పథకం రైతులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించుకోవాలని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్ సూచించారు. గురువారం ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో, పునరుత్పాదక ఇంధన ఈ కార్యక్రమానికి శంషాబాద్ మండలం లోరాజేంద్రనగర్ డీఈ రత్నాకర్ రావు, ఏ డి ఈ రమేష్ లతో కలిసి రైతులకు సోలార్ విద్యుత్ పై అవగాహన కల్పించారు. ఎలక్ట్రికల్ ఏఈఎస్ లు, వ్యవసాయ శాఖ అధికారులు , శంషాబాద్ సర్పంచులందరూ శంషాబాద్ మండలం మల్కారం రైతు వేదిక వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# టిడిపి నేత వర్ల రామయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లెంపాటి అప్పారావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ని మంగళగిరి తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, రాయల కోటేశ్వరరావు, నామ ఉపేందర్, చావా రఘు. ప్రజలకు అవసరమైన రీతిలో పార్టీని నడిపించుటకు, ఏవిధమైన నిర్ణయాలు తీసుకోవాలో అని చర్చించేందుకు ఉన్నటువంటి పొలిట్ బ్యూరోలో సభ్యునిగా నియమించినందుకు వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీని ఏ విధముగా ముందుకు తీసుకు వెళ్ళాలో అని చర్చించడం జరిగింది.



# నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయండి!

**సుల్తానాబాద్,మే-07 నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంపొందించే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే గుజ్జులా రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పిలుపు మేరకు ప్రతి నెల మొదటి వారంలో పట్టణ కార్యవర్గ సమావేశం ఏర్పటు చేసి భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరుగుతుందని, అదేవిదంగా ప్రధానమంత్రి మూడవ సారి ప్రధానిగా అయిన తరువాత మొదటి సారిగా తెలంగాణ వస్తున్న సందర్బంగా ఈ నెల పదవ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దాదాపు ఏడు వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అనంతరం నిర్వహించనున్న ప్రజా గ్రహ సభను ఘన విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ భారీ సభకు మున్సిపాలిటీలో అన్ని వార్డ్ ల నుండి బూత్ ల నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు అన్ని మోర్చాల సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ స్థాయిలో సమన్వయం చేసుకుని ప్రజలను సమీకరించాలని సమావేశంలో తీర్మానించారు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి, బీజేపీని మరింత బలోపేతం చేయలని నాయకులను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ దళిత అధ్యక్షులు లంక శంకర్, వాణిజ్య సేల్ కన్వీనర్ ఎల్లంకీ రాజన్న, ఎనగందుల ఎల్లయ్య, బిజెపి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, భూసారపు సంపత్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చిట్టవేణి సదయ్య, కోశాధికారి రామిడి రవీందర్, దళిత మోర్చా అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్, కావేటి లచ్చన్న, పోచంపల్లి ఈశ్వర్, చింటూ, సాయి తదితరులు పాల్గొన్నారు..





# కాకి లెక్కలతో కాలం గడిపిన కాంగ్రెస్ పాలకవర్గం 4000 కోట్ల అభివృద్ధి అంటూ ప్రజలను మభ్యపెడుతోందని - టిఆర్ఎస్ కార్పొరేటర్ల మండిపాటు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

ఖమ్మం కార్పొరేషన్‌లో ఐదేళ్ల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా గురువారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ పాలకవర్గంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, మక్బూల్,శీలంశెట్టి వీరభద్రం,తోట రామారావు, నాగండ్ల కోటి, బిక్కసాని ప్రశాంతలక్ష్మి మాట్లాడుతూ నిన్న మేయర్ నిర్వహించిన పత్రికా సమావేశాన్ని తీవ్రంగా ఖండించారు. ఖమ్మం నగరాన్ని రూ.4000 కోట్లతో అభివృద్ధి చేశామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం పూర్తిగా అబద్ధాల పర్వమని, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఖమ్మం నగరంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏదీ కనిపించడం లేదన్నారు. మారింది ఒక్కటే ఉందంటే బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మేయర్, కార్పొరేటర్ల రాజకీయ రంగులేనని ఎద్దేవా చేశారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హయాంలో ఖమ్మం నగరం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ పాలించినప్పటికీ ఖమ్మాన్ని మురికి కూపంగా వదిలేసిందని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ నగరాన్ని సీతాకోకచిలుకలా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. “60 ఏళ్ల అభివృద్ధిని ఆరు సంవత్సరాల్లో చేసి చూపించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది, పువ్వాడ అజయ్ కుమార్ గారిదే” అని అన్నారు. తాము చేసిన అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా ప్రజల ముందుంచగలమని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్న రూ.4000 కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో ప్రజలకు వివరించే ధైర్యం వారికి లేదని ప్రశ్నించారు. ఖమ్మంలో నూతన బస్టాండ్, కొత్త కార్పొరేషన్ కార్యాలయం, నూతన కలెక్టరేట్, సెంటర్ లైటింగ్‌లు, డివైడర్లు, వైకుంఠధామాలు, పార్కులు, ఎన్‌ఎస్‌పీ వాక్‌వేలు, లకారం ట్యాంక్‌బండ్, కూడళ్ల సుందరీకరణ, బస్తీ దవాఖానాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, నర్సరీలు, ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. ప్రస్తుతం మున్నేరు మీద నిర్మాణంలో ఉన్న తీగల వంతెన, మున్నేరు ఇరువైపులా నిర్మిస్తున్న సీసీ వాల్ పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకోవడం ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టడమేనన్నారు. భారీ వరదల సమయంలో మున్నేరు పరివాహక ప్రాంత ప్రజల ఇబ్బందులను చూసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంటనే స్పందించి సుమారు రూ.180 కోట్లతో తీగల వంతెనకు, రూ.800 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారని తెలిపారు. “మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అని చెప్పుకునేలా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తున్నారు. మిమ్మల్ని గెలిపించిన ప్రజలే ఇప్పుడు మీ మాటలు విని అసహ్యించుకుంటున్నారు” అని మండిపడ్డారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికల్లో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాల్సి ఉంటుందని, ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అలాగే బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన న్యాయం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల కోసం షాదీఖానా నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయగా, ప్రభుత్వం మారిన తర్వాత ఆ పనులను నిలిపివేశారని తెలిపారు. అదేవిధంగా బీసీ భవన్ నిర్మాణ పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అసలు వైఖరి ప్రజలకు అర్థమవుతోందన్నారు. ఉన్నవి లేనట్టుగా, లేనివి ఉన్నట్టుగా ప్రచారం చేసే విధానాన్ని కాంగ్రెస్ నాయకులు మార్చుకోవాలని, లేకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుడిగం శ్రీను, బుర్రి వెంకట్, కూరాకుల బాలరాజు, దండా జ్యోతి రెడ్డి, పసుమర్తి రామ్మోహన్, తోట గోవిందమ్మ, శీలంశెట్టి రమ, ముక్కాల కమల, పగడాల శ్రీవిద్య, మాటేటి నాగేశ్వరరావు, బిక్కసాని జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.






# మోదీ సభకు భారీగా తరలిరండి

- ఎరగని రీతిలోసభను సక్సెస్ చేద్దాం
- సిరిసిల్ల జిల్లా నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయండి
- సభ సక్సెస్ తో ప్రజల్లోకి బీజేపీ విజయ సంకేతాలు పంపిద్దాం
- జిల్లా బీజేపీ శ్రేణులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు
- 12న కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను జయప్రదం చేయాలన్న బండి
- జిల్లా పార్టీ నేతలతో బండి సంజయ్ సమావేశం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు సిరిసిల్ల జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఒక్క కరీంనగర్ జిల్లా నుండే 800 కార్లు 200 బస్సుల్లో జన సమీకరణ చేస్తున్నారని, సిరిసిల్ల జిల్లా నుండి సైతం అంతకు మించి సమీకరించాలని కోరారు. మండలాలు, గ్రామాల వారీగా స్వచ్ఛందంగా ప్రజలు మోదీని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారని వారికి తగిన రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ఈరోజు ఉదయం సిరిసిల్ల పట్టణంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి భారీ ఎత్తున బీజేపీ నాయకులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని సభకు జన సమీకరణపై ఆయా నేతలతో బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే… ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారు. 3వ సారి ప్రధాని పగ్గాలు చేపట్టిన తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి బీజేపీ కార్యకర్త స్వచ్ఛందంగా తరలిరావాలి. కరీంనగర్ జిల్లా నుండి వేల సంఖ్యలో జన సమీకరణ చేద్దాం. వేలాది సంఖ్యలో ప్రజలను పరేడ్ మైదానానికి తరలిద్దాం. బీజేపీ నాయకులంతా తమ అనుచరులు, టీంతో తప్పనిసరిగా పరేడ్ మైదానానికి తరలి రావాలి. ప్రతి ఒక్కరూ మోదీ సభకు ఆహ్వానిస్తూ మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలి. మీ గ్రామాలు, వార్డులు, మండలాల పరిధిలో వాల్ రైటింగ్ రాయించండి. సభకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్న వారికి తగిన రవాణా, భోజన సౌకర్యాలు కల్పించాలి. మోదీ సభ సక్సెస్ తో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం తథ్యమనే సంకేతాలు పంపుదాం. అట్లాగే ఈనెల 12న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు సైతం జిల్లా నుండి భారీ ఎత్తున హిందువులంతా హాజరయ్యేలా చూడాలని కోరారు.

# రెండు పడకల గదుల నిర్మాణం పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన :: కలెక్టర్ స్నేహ శబరిష్..

**తొర్రూర్ మే 7 ( నేషనలిస్ట్ వాయిస్ )**

గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, జిల్లాలోని తొర్రూరు పట్టణం చీకటాయపాలెం ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న (280) రెండు పడకల గదుల స్థితిగతులను పరిశీలించారు, ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సొంత ఇంటి లేని వారికి గృహ నిర్మాణం సహకారం చేయడానికి రెండు పడకల గదుల నిర్మాణం, స్థలం ఉన్నవారీ కి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికిఅందించడంజరుగుతుందని అన్నారు.తొర్రూరు పట్టణం చీకటాయపాలెం లో నిర్మాణంలో వేగం పెంచి పెండింగ్ పనులు త్రాగునీరు పైపు లైన్, విద్యుత్, డ్రైనేజీ సిస్టం, తదితర అంతర్గత పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు, హౌసింగ్, ఇంజనీరింగ్, విద్యుత్, త్రాగునీరు సరఫరా, డ్రైనేజీ సిస్టం, తదితర పనుల విభాగం వారు పలుల స్థితిగతుల పూర్తి నివేదిక అందజేయాలనిఆదేశించారు, జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని, దశలవారీగా ఉన్న పనుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు వెంటనే పడేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఆర్థికంగా వెనుకబడిన స్వయం సహాయక బృంద సభ్యులకు గృహ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందజేయాలని తెలిపారు, అనంతరం మండలంలోని వెలికట్టే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల నమోదు, లారీల ద్వారా తరలించిన వివరాలు, సంబంధిత సిబ్బందినీఅడిగితెలుసుకున్నారు.,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని వెంట వెంటనే సేకరించాలని సేకరించిన ధాన్యంను మిల్లులకు తరలించాలని, రవాణా సజావుగా జరిగే విధంగా వాహనాలను సిద్ధంగా ఉంచాలని, వాతావరణ పరిస్థితుల మార్పులపై రైతులకు అవగాహన కల్పిస్తూ, టార్పాలిన్లు, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్,చైర్స్, ఫస్ట్ ఎయిడ్ వైద్య బృందం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పురుషోత్తం, సంబంధిత అధికారులు, ఎంపీడీవో, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.



# రెవెన్యూ సంస్థలు వచ్చిన దరఖాస్తులు,సాదా బైనమా, ధాన్యం కొనుగోలు ప్రభుత్వ భూముల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### యాదాద్రి భువనగిరి రెవిన్యూ అదనపు కలెక్టర్ వెనకా రెడ్డి






**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే07**

యాదాద్రి భువనగిరి జిల్లా భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు, సాదా బైనామా,ధాన్యం కొనుగోలు,ప్రభుత్వ భూములు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మండల తహసీల్దార్ లను ఆదేశించారు.గురువారం తన ఛాంబర్ లో మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు.భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి,కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలన్నారు.ధాన్యం బస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలన్నారు.రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలనీ తెలిపారు.సాదా బైనమా దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి,మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండలం నెల్లిపాక లో రేగా పర్యటన

**నేషనలిస్ట్ వాయిస్ మే 07, పినపాక ప్రతినిధి.**



పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నెల్లిపాక గ్రామపంచాయతీ పరిధిలో నూతన వధూవరులను ఆశీర్వదించుతూ మరియు పలు కుటుంబాలను పరామర్శించడం జరిగింది .1. ఇటీవల వివాహం జరిగిన అమరపురి ప్రకాష్ అరుణ దంపతుల కుమారుడు అమరపురి సందీప్ కుమార్ ,స్వాతి దంపతులను ఆశీర్వదించారు .2. తుపాకుల రాము సుభద్ర ల గృహము అకాల వర్షాల కారణంగా దెబ్బ తిన్నందున వారిని కలిసి ధైర్యం చెప్పడం జరిగింది. 3. సర్పంచ్, తండ్రి మంద్రు రాంబాబు ఇటీవల కంటికి ఆపరేషన్ చేయించుకున్నారు వారిని కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారి ఇంటి వద్ద తేనీటి విందు స్వీకరించడం జరిగింది. 4. చెంచలపు వెంకటరమణ భార్య చెంచెలపు లక్ష్మీ ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చినందున వారిని పరామర్శించడం జరిగింది. 5. ఇటీవల మరణించిన తుళ్లూరి మహాలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. 6. గ్రామపంచాయతీ ఆరవ వార్డు మెంబర్ తులసి తల్లి అనారోగ్యంగా ఉన్నందున వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,నెల్లిపాక సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ,ఉప సర్పంచ్ అమరపురి మహేష్,మండల దీ=ూ పార్టీ బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివారపు డాక్టర్ బాబు,గ్రామపంచాయతీ రెండవ వార్డ్ మెంబర్ జక్కుల జోగమ్మ, ఆరవ వార్డు మెంబర్ మద్దిపాటి తులసి,8వ వార్డు మెంబర్ బిట్రా నరసింహారావు,సీనియర్ నాయకులు కనకమేడల కోటేశ్వరరావు , బెల్లం వెంకటేశ్వరరావు, చావా రాఘవులు, నెల్లిపాక మాజీ సర్పంచ్ గొర్రె ముచ్చు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ మరియు దీ=ూ గ్రామ శాఖ అధ్యక్షులు గొర్రె ముచ్చు వెంకటరమణ, దీ=ూగ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులు పగిళ్ల సూర్యనారాయణ, దీ=ూ బీసీ సెల్ ఉపాధ్యక్షులు చంచలపు వెంకటరమణ, దీ=ూ గ్రామశాఖఎస్టీ సెల్ అధ్యక్షులు పెదిరెడ్లనరేంద్ర, దీ=ూ గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలు చామంచల నాగమణి, దీ=ూ గ్రామ శాఖ బీసీ సెల్ మహిళా అధ్యక్షురాలు చంచలపు ఉమాదేవి, దీ=ూ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు గజ్జల నాగరాజు, చావాకోటయ్య, తదితరులు పాల్గొన్నారు...

# ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది

## ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఫొటోలకు ఆయన ఫోజులు ఇస్తూ కాలం గడుపుతున్నారు

## మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే07**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో ప్రజలకు భారీ హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే ఐలయ్య,వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో కూడా లేకుండా పోయారన్నారు. రాజాపేట మండలానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం 15వ ప్యాకేజీ కింద కాల్వల పనులను సగం వరకు పూర్తి చేశామని తెలిపారు.మిగిలిన పనులను ఆరు నెలల్లో పూర్తి చేస్తానని ఐలయ్య హామీ ఇచ్చినా,రెండున్నరేళ్లు గడిచినా ఒక్క అడుగు ముందుకు పడలేదని మండిపడ్డారు.సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెలరోజులు గడిచినా కేవలం 20 శాతం ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడం వల్ల రైతులు రోజుల తరబడి ధాన్యం అమ్ముకునేందుకు ఎదురుచూడాల్సి వస్తోందన్నారు. రైతుల పాలిట ఈ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని,వారి కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, మూడు విడతల రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా మూడుసార్లు ఎగ్గొట్టిందన్నారు.రైతులు రాత్రింబవళ్లు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్,పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిళ్ల భాస్కర్ గౌడ్,గుంటి మధుసూదన్ రెడ్డి,చింతల పూరి వెంకట్రాంరెడ్డి, ఎర్ర గోగుల జశ్వంత్,ఎడ్ల నరేష్ రెడ్డి,సర్పంచులు చింతల సంపత్,బొడ్డు భాస్కర్, గోపిరెడ్డి,నరేష్ రెడ్డి, మోత్కుపల్లి బాలకృష్ణ, దగ్గుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.





# నిధులు లేని కార్పోరేషన్లకు ఛైర్మన్ల నియామకం బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేయడం తగదు: వేముల

**నిజామాబాద్,మే7 నేషనలిస్ట్ వాయిస్**

సీఎం రేవంత్‌రెడ్డికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ నిధులు విడుదల చేయడంపై లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు, విధులు లేకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దకుతుందని విమర్శించారు. మాల, మాదిగ, సంతు సేవాలాల్, కుమ్రంభీం, ఏకలవ్య, మైనార్టీ కార్పొరేషన్లకు ఒక రూపాయి కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం, వారి పట్ల చూపుతున్న వివక్షకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, మేదర, వాల్మీకి, బోయ తదితర కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సంక్షేమం కంటే అనుచరులను సంతృపిపరచడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 17 కార్పొరేషన్లకు చైర్‌పర్సన్లు ప్రకటించడం పట్ల తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 33 కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మరికొందరికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడం హాస్యాస్పదమని ఆక్షేపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో, మొదటి దఫాలో నియమితులైన చైర్మన్లు ప్రజలకు ఒక రూపాయి కూడా సాయం చేయకుండా వారి పదవీకాలాన్ని ముగించారని గుర్తు చేశారు. 33 కార్పొరేషన్లకుగాను 21 కార్పొరేషన్లకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా వాటి అసలు ఉద్దేశాన్ని నీరుగార్చారని మండిపడ్డారు. ఇదే విషయాన్ని అసెంబ్లీ లో నిలదీస్తే సరైన సమాధానం లేదని పేర్కొన్నారు

# సుల్తానాబాద్ పట్టణ బిజెపి దళిత మోర్చా అధ్యక్షునిగా ఇనుగాల శ్రీనివాస్

**సుల్తానాబాద్ మే-07 నేషనలిస్ట్ వాయిస్**



సుల్తానాబాద్ భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ పట్టణ దళిత మోర్చా అధ్యక్షునిగా ఇనుగాల శ్రీనివాస్ నియమితులయ్యారు.ఈ మేరకు సుల్తానాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు గురువారం అధికారికంగా నియామక పత్రం అందజేసి ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఇనుగాల శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్, ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్, జిల్లా మాజీ దళిత మోర్చా అధ్యక్షులు లంక శంకర్, కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్ బిజెపి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న జిల్లా, మండల, పట్టణ స్థాయి బిజెపి నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ప్రభుత్వ ఫలాలను దళిత వర్గాలకు అందేలా చూడటంతో పాటు, అణగారిన వర్గాల సమస్యలపై పోరాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో బిజెపి జెండాను మరింత ఎత్తులో ఎగురవేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి, నాయకత్వం అప్పగించిన ప్రతి పనిని విజయవంతంగా పూర్తి చేస్తానని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. నా నియామకం పట్ల బిజెపి శ్రేణులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది..



# బూనియాదిపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెబ్బేరు, మే7 నేషనలిస్ట్ వాయిస్**


ఈరోజు బునియాదిపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని గారు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ గారు ప్రారంభించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని త్వరగా సేకరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ సకాలంలో పూర్తిచేయాలని సింగిల్ విండో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, సర్పంచ్ విజయ్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, యుగంధర్ రెడ్డి, పెద్ద రాములు, కంటెస్టెడ్ సర్పంచ్ మల్లేష్ యాదవ్, పిఎసిఎస్ సెక్రెటరీ వెంకటయ్య , పిఎసిఎస్ సిబ్బంది గాంధీ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందాన్ని ఘనంగా సన్మానించిన పెద్ద ఆదిరాల ఆలయ కమిటీ సభ్యులు

**పెబ్బేరు, మే7 నేషనలిస్ట్ వాయిస్**

జడ్చర్ల మండలంలోని అయ్యప్పస్వామి ప్రతిష్ట మహోత్సవం విజయవంతంగా పూర్తిచేసుకున్న అనంతరం నిర్వహించిన నెల పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన భజనలు భక్తులను ఆధ్యాత్మిక పరవశ్యంలో ముంచెత్తాయి. “స్వామియే శరణం అయ్యప్ప” నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగగా, భక్తుల హృదయాల్లో భక్తి భావం మరింత పెరిగింది.పెబ్బేరు భజన బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు, నామసంకీర్తనలు అక్కడికి విచ్చేసిన భక్తులను ఆకట్టుకుని ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి.అందరూ భక్తి పారవశ్యంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే గురుస్వామి హాజరయ్యారు.కార్యక్రమం అనంతరం పెద్ద ఆదిరాల అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృంద సభ్యులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. భక్తి సేవకు గుర్తింపుగా చేసిన ఈ సన్మానం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పెబ్బేరు భజన బృంద సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన దేశాయిపేట గ్రామ పెద్దలు

**వరంగల్ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 7.**

వరంగల్ జి డబ్ల్యూ ఎం సి పాలకవర్గం గడువుముగిసిన సందర్భంగా 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషిని 13వ డివిజన్ పరిధిలో నీ దేశాయిపేట వార్డు ప్రజలు సురేష్ జోషి తన కార్పొరేటర్ పదవి కాలంలో చేసిన పనులకు గుర్తుగా వార్డు కు సంబంధించిన పెద్ద మనుషులు ప్రజలు ఎంతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సురేష్ జోషి మాట్లాడుతూ దేశాయిపేట ప్రజలు నాపై నా చూపించిన ఆదర అభిమానాలకు ఎంతో సంతోషిస్తున్నాను. మీ ప్రేమ ఎప్పుడూ నా పైన ఇలాగే ఉండాలని నేను పదవిలో ఉన్నా లేకున్నా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సిలువేరు నరేష్. దేశాయిపేట గ్రామ పెద్దలు. వార్డు ప్రజలు పాల్గొన్నారు






# ఎ ఈ రణధీర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ రైతు వారోత్సవాలు

**జనగామ జిల్లా, మే7( నేషనలిస్ట్ వాయిస్ ):**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలు సందర్భంగా గురువారం స్థానిక రైతు వేదికలో ఎఈ రణధీర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ద్వారా ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని వివరించడంతో పాటు, రాబోయే రోజుల్లో అమలు చేయనున్న ప్రణాళికలను కూడా వివరించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల మెరుగుదల సేవల గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, వివిధ గ్రామ సర్పంచ్ లు మాచర్ల స్వరూప, నూనె శ్రీనివాస్, పోషాల వెంకన్న, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మే 7.**

జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులను,సమస్యలను పరిష్కరించాలని జిల్లా సోసైటీ చైర్మన్ ల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిషను కలిసి వినతి పత్రం అందించారు.రైతుల సమస్యలను శ్రద్దగా విన్న కలెక్టర్ స్నేహ శబరిష సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వారు తెలిపారు.బయ్యారంలో ఖాళీగా ఉన్న ఏఎంసీ గోదాములను మార్క్ ఫెడ్ వారికి కేటాయించి,దాని నిర్వహణ ఎస్డబ్ల్యూసి వారు చూసుకునేలా ఆదేశాలు ఇచ్చారని వారు తెలిపారు.ఏఎంసీ గోదాం విషయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఏఎంసీ చైర్మన్ కృషి కి బయ్యారం మండల రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఇతర సొసైటీ చైర్మనులు పాల్గొన్నారు.



# నిత్యం ప్రజా సేవకే పరితపించిన ఖమ్మం కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ

- 19 డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశా
- సహకరించిన అధికారులకు డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు
- ఖమ్మం 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ


**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

ప్రజా ప్రతినిధి అంటే కేవలం ఓట్ల సమయంలో హడావుడి చేసి గెలిచిన తర్వాత ప్రజలకు కనిపించని అందుబాటులో ఉండని ప్రజా ప్రతినిధులను మనం ఎంతమందిని చూసి ఉంటాం కానీ ఖమ్మం నగరం 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూర వెంకటనారాయణ ఉదయం లేచింది మొదలు సాయంత్రం వరకు డివిజన్ లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కరిస్తూ నిత్యం ప్రజలతో మమేకమైన ఏకైక కార్పొరేటర్ గా ఖమ్మంలో ప్రసిద్ధి చెందారు. ఐదేళ్ల పరిపాలన పూర్తయిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం నగరం 19వ డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశానని ఈ ఐదేళ్ల కాలంలో తనకు సహకరించిన అధికారులకు అనధికారులకు డివిజన్ ప్రజలకు 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. 19వ డివిజన్ అభివృద్ధి కోసం సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణం కోసం ఎనిమిదిన్నర కోట్ల నిధులు తో అభివృద్ధి పనులు విద్యుత్ సమస్యలు డివిజన్లో లేకుండా చేశానని నిత్యం ప్రజల మధ్యనే ప్రజా సమస్యలు పరిష్కరించుకుంటూ పనిచేశానని తెలిపారు. డివిజన్ అభివృద్ధిలో తనకు అన్ని విధాలుగా సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మేయర్ పునుకొల్లు నీరజకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నన్ను నమ్మి గెలిపించిన డివిజన్ ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై స్పందిస్తానని నిత్యం డివిజన్ ప్రజల కోసం అండగా ఉంటానని తెలిపారు.




# మాజీ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల పెన్షన్లు రద్దు చేయాలి

**హైదరాబాద్, మే 7, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మాజీ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులకు ఇస్తున్న పెన్షన్లు రద్దు చేసి ఆ నిధులను నిరుద్యోగ యువతకు నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతిగా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి విజ్ఞప్తి సమర్పించారు. ఎన్నికల్లో పోటీ చేసే నాయకుల ఆస్తుల ప్రకటనల్లో భారీగా తప్పుడు వివరాలు ఉన్నాయని, ఎన్నికల అనంతరం అవినీతి నిరోధక శాఖ ద్వారా దర్యాప్తు జరపాలని కోరారు. ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య ఉండకుండా రాజధానికే పరిమితం అవుతున్నారని, శాసనసభ్యుల శిబిర కార్యాలయాల్లో హాజరు నమోదు విధానం అమలు చేసి జీతభత్యాలు చెల్లించాలని సూచించారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు పెన్షన్ లేకుండా మాజీ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులకు మాత్రమే పెన్షన్ ఇవ్వడం అన్యాయమన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం దరఖాస్తు రుసుములు చెల్లించలేని పరిస్థితిలో ఉందని, ఆ రుసుములను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీకి హాజరు కాని ప్రజాప్రతినిధులపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జనగామ రవి, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- పిఎస్ రాహుల్ రాజ్ వ్యవసాయ సహకార శాఖ

రైతు వారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా, మే7( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి ):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచించారు. గురువారం వ్యవసాయ సహకార శాఖ ఆధ్వర్యంలో రైతు వారం 04మే నుండి 09మే వరకు నిర్వహిస్తున్న సందర్భంగా ఫార్మర్ సర్వీస్ కో ఆపరేటివ్ సోసైటీ ఎఫ్ఎస్సిఎస్ శామీర్పేట్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి , స్పెషల్ కమిషనర్ ఫర్ కోఆపరేషన్ అండ్ రిజిస్టర్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ పిఎస్ రాహుల్ రాజ్ పాల్గొని ప్రసంగించారు. బ్యాంకు ల ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలు అంశం, వరి ధాన్యం సేకరణ, ఇన్ పుట్లు నానో ఎరువులు, పంట రుణాలు , సహకార క్లబ్స్ అండ్ యువత భాగ్యస్వామ్యం ఎఫ్పిఓ సభ్యత్వం ఉపయోగాలు , మార్కెటింగ్ అండ్ డిజిటల్ పరివర్తన, రైతు శాస్త్రవేత్తల పరస్పర చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ రాజ్ రిజిస్ట్రార్ రైతులతో మట్లాడుతూ ఓంటరిగా కాకుండా, సమూహాలుగా, ఎఫ్.పి.ఓ.లు ఏర్పరుచుకొని, బలంగా నిలబడాలని, తద్వారా మార్కెటింగ్ అవకాశాలు, రుణాలు వంటి లాభాలు పొందగలుగుతారని వివరించారు. ఈ కార్యక్రమం రైతులలో బలం, చైతన్యం కల్పించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , సురేఖా రాణి, జెఆర్ వి నాగలింగచారి, జిల్లా సహకార అధికారి మల్కాజిగిరి,మధుకర్ రెడ్డి (చైర్మన్) వారి డైరెక్టర్లు, అలాగే కెనరా బ్యాంక్ లీడ్ బ్యాంకు మేనేజర్ , శివకుమార్ , జె .రవి , మునిసిపల్ చైర్ పర్సన్ మూడుచింతలపల్లి, కంటం శిరీషా కృష్ణ రెడ్డి , మునిసిపల్ ఛైర్మెన్ అలియాబాద్ సంఘ డైరెక్టర్లు , మునిసిపల్ కౌన్సర్ లు , రైతు సంఘం సభ్యులు పవన్ కళ్యాణ్ , డొమైన్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే ఆదేశానుసారం శాఖపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెబ్బేరు, మే7 నేషనలిస్ట్ వాయిస్**

శాఖాపూర్ గ్రామంలో వనపర్తి శాసనసభ్యులు గౌ శ్రీ తుడి మెఘారెడ్డి ఆదేశానుసారం ఈ రోజు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పెబ్బేర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని మరియు వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి వైస్ చైర్మన్ జక్కుల ఆంజనేయులు మరియు సర్పంచ్ ఖచీ నిఖిత, కావలి గోవిందు నాయుడు ఆధ్వర్యంలో శాఖాపూర్ లో ఐకెపి మరియు సింగల్ విండో ద్వారా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినారు. రైతులు వడ్లు అమ్మకాలను త్వరగా పూర్తి చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు రైతుల ఖాతాలో కూడా డబ్బులు త్వరగా రెండు మూడు రోజుల్లో పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ సింగల్ విండో చైర్మన్ వైస్ చైర్మన్ ఖజాఎ వెంకట్ వనపర్తి యువ నాయకులు రంజిత్ కుమార్, యుగంధర్ రెడ్డి, శాఖాపూర్ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పెండెం తిరుపతి, సీనియర్ నాయకులు ఉప్పరి కృష్ణయ్య, మరియు వార్డ్ మెంబర్స్ కుమ్మరి శంకర్, కదుకుంట్ల శ్రావణ్ , చెన్నకేశవ్, గొల్ల రామకృష్ణ, మేకల శ్రీనివాస్ యాదవ్, మండ్ల ప్రవీణ్, కుమ్మరి వెంకటేష్, మైను, తెలుగు రాముడు, మరియు జఖులు మౌనిక, రమాదేవి గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రమీల, ఎల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు లింకేజీలో పెద్దపల్లికి రాష్ట్రస్థాయి అవార్డు

స్వశక్తి సంఘాల ప్రోత్సాహంలో రాష్ట్రంలో తొలి స్థానం

**పెద్దపల్లి జిల్లా: మే 7 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

స్వశక్తి సంఘాల బ్యాంకు లింకేజీ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు పెద్దపల్లి జిల్లా రాష్ట్రస్థాయి అవార్డును అందుకుంది. రాష్ట్రంలో స్వశక్తి సంఘాల బ్యాంకు లింకేజీలో తొలి స్థానంలో నిలిచిన జిల్లాగా పెద్దపల్లి గుర్తింపు పొందింది.గురువారం హైదరాబాద్ ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకు లింకేజీ అవార్డుల కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. పెద్దపల్లి జిల్లా తరపున గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాలింది, అదనపు డీఆర్డీఓ బి.రవీందర్, డీపీఎం వెంకటరమణయ్య, చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య కార్యదర్శి జె.శోభ అవార్డును స్వీకరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 7,716 స్వయం సహాయక సంఘాలకు రూ.477.86 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించగా, 6,851 సంఘాలకు రూ.454.66 కోట్ల రుణాలను అందించి లక్ష్య సాధనలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది. స్వశక్తి సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడంలో సెర్ప్ సిబ్బంది సమిష్టిగా కృషి చేయడంతో ఈ ఘనత సాధ్యమైందని అధికారులు తెలిపారు. అదేవిధంగా రుణాల చెల్లింపుల్లో కూడా జిల్లా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. జిల్లాలో కేవలం 0.85 శాతం మాత్రమే ఎన్పీఏ ఉండటం వల్ల రీపేమెంట్ విభాగంలో కూడా పెద్దపల్లి రాష్ట్రంలో ముందంజలో నిలిచింది. స్త్రీనిధి మహిళా బ్యాంకు ద్వారా కూడా పెద్దఎత్తున రుణాలు మంజూరు చేసి, వసూళ్లలో మంచి ఫలితాలు సాధించినందుకు గతంలో కూడా అవార్డులు అందుకున్నట్లు పేర్కొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## కేటీఆర్ వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది

**పెద్దపల్లి జిల్లా: మే 7 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్‌ఎఫ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రైతు సంక్షేమంపై కేటీఆర్ మాట్లాడడం “దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా” ఉందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతుల సమస్యలు, రుణమాఫీ, పంటల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో దాదాపు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసి దేశ చరిత్రలో నిలిచే నిర్ణయం తీసుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామాలకు వెళ్లి రైతులను అడిగితే నిజం తెలుస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో వరి, పత్తి, సన్నవడ్ల సాగుపై రైతులను అయోమయంలోకి నెట్టారని,“వరి వేస్తే ఉరే”అన్న వ్యాఖ్యలతో రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించి రైతులకు అండగా నిలిచిందన్నారు. మక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కూడా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధర చెల్లిస్తూ రైతులను ఆదుకుంటోందని చెప్పారు. రైతు సంక్షేమమే ఊపిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని



చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడమే బీఆర్ఎస్ నాయకుల పనిగా మారిందని, రాష్ట్రంలోని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. రైతుల పండించిన ధాన్యానికి కోతలు విధించి గత ప్రభుత్వం రైతుల నడ్డి విరిచిందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు మేలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బంజర భూముల్లో సౌర విద్యుత్ పలకలను ఏర్పాటు చేసుకోవాలి - వ్యవసాయ అధికారి కే.రాజు

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మే 7.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం కొత్తపేట పంచాయతీ పరిధిలో రైతు వేదికలో రైతు వారోత్సవ కార్యక్రమాలను మండల వ్యవసాయ శాఖ,విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే.రాజు విద్యుత్ శాఖ సహాయ సంచాలకులు రమేష్ పాల్గొని మాట్లాడుతూ సౌర విద్యుత్ యొక్క లాభాలు ప్రధానమంత్రి కుసుం పథకం ద్వారా రైతులు బంజర భూముల్లో సౌర విద్యుత్ పలకాల ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగరాజు,ఫయాజ్,రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.




## జనగణన శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్యుమరేటర్లకు కిట్లు,ఐడికార్డ్స్ పంపిణీ - తహశీల్దార్ నాగరాజు

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మే 7.**

జనాభా గణన పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు అన్ని ఏర్పాట్లు చేస్తోందని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు.బయ్యారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో గురువారం జనగణన ఫేజ్ 1 శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్నుమరేటర్స్,సూపర్ వైజర్స్ కి ఆర్డర్ కాపీలు,ఐడి కార్డ్స్,జనగణన కిట్స్ తహశీల్దార్ నాగరాజు చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలందరూ సెల్ఫ్ ఎన్నూమరేషన్ ఈ నెల 10వ తేదీ లోగా చేసుకోగలన్నారు.ఈ నెల 11 నుండి జూన్ 09 వరకు ఉపాధ్యాయులు వారికి కేటాయించిన బ్లాక్ లలో ఇంటింటికి తిరిగి హౌస్ లిస్టింగ్,హౌస్ సెన్సస్ చెయ్యాలన్నారు. కావున జనగణన ప్రక్రియ పారదర్శకంగా,నిక్కచ్చిగా జరగాలన్నారు. అధికారులకు ప్రజల సహకారంతో వివరాలను సేకరించాలని తహశీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాల్య తండాలో ఘనంగా అల్లూరి సీతారామరాజు 102 వర్దంతి వేడుకలు

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మే 7.**

మన్నెం వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతిని పురస్కరించుకుని బయ్యారం మండలం బాల్య తండాలో అల్లూరి విగ్రహం దగ్గర ప్రగతిశీల యువజన సంఘం,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో పివైఎల్ మండల అధ్యక్షులు గుడిబోయిన రమేష్ జెండా ఆవిష్కరించగా బయ్యారం మాజీ సర్పంచ్ ఆంగోత్ మంగ్యా,నందగిరి వెంకటేశ్వర్లు,గుగులోత్ సక్రు,సినిమా మ్యూజిక్ డైరెక్టర్ ఆంగోత్ బీమ్స్ తదితరులు అల్లూరి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు,గార్ల మండల కార్యదర్శి గుగులోత్ సక్రులు మాట్లాడుతూ మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ వాళ్ళను గడగడలాడించి స్వాతంత్ర పోరాటంలో మృతి చెందిన అల్లూరి సీతారామరాజు నేటి యువతకు స్ఫూర్తి అని అల్లూరి బాటలో యువత అంతా ఐక్యమై విద్య,ఉపాధి,ఆరోగ్యం అందరి హక్కు అనే నినాదంతో ముందుండి పోరాడాలని నేటి పాలకులు అవలంబిస్తున్న విధానాల వలన రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాలరాసి కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని దీంతో బహుళ జాతి సంస్థలకు నేడు ప్రజల శ్రమను ప్రవేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని అల్లూరి స్ఫూర్తితో మన రాజ్యాంగాన్ని,కార్మిక హక్కులను కాపాడుకోవడానికి మరో స్వతంత్ర పోరాటం కి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న,రామచంద్ర మురళి, గుగులోత్ నర్సింగ్,గుగులోత్ భద్ర, బండి నరేష్,బానోత్ పెంట్యా,గుగులోత్ లాల్య,జాటోత్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచలో వివో (వివో ) ఎక్స్‌క్లూజివ్ షోరూం ప్రారంభం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీఎంస్ మాజీ ఛైర్మన్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 07.**

పాల్వంచ పట్టణంలో లిశ్రీ దుర్గా మెగా సెల్ జోన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లివివో (వివో ) ఎక్స్‌క్లూజివ్ షోరూంను ప్రారంభించారు. పాల్వంచ పోలీస్ వెల్ఫేర్ కాంప్లెక్స్‌లో బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో లిపాల్వంచ సొసైటీ ఛైర్మన్, డీసీఎంస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ఈ షోరూం యాజమాన్యానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లినిర్వాహక యాజమాన్యం జలగం వెంకటేశ్వరరావు (పెద్దబాబు), సూరత్ మురళి, సామినేని మణి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు (వై వీ ), చింతా నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్, బీజేపీలపై మండిపాటు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 07.**



జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు కమ్మక్కు రాజకీయాలు చేస్తూ ప్రాంతీయ పార్టీల అస్థిత్వాన్ని దెబ్బతీయాలని కుయుక్తులు పన్నుతున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకావడం లేదని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి చేయడం లేదన్నారు.ఛోటా భాయ్-బడే భాయ్ ఒకటయ్యారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 69 సార్లు ఢిల్లీ వెళ్లారని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్ షాలను పలుమార్లు కలిశారని పేర్కొన్నారు.ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ గురువారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రెండు జాతీయ పార్టీలు “డైవర్షన్ పాలిటిక్స్“చేస్తున్నాయని చెప్పారు.ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు బీఆర్ఎస్ అగ్ర నాయకులను ఉద్దేశించి నోటికొచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఎంపీ రవిచంద్ర నిశితంగా విమర్శించారు.శాంతిభద్రతలను కాపాడాల్సిన గురుతర బాధ్యత కలిగిన సంజయ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుపై అనుచితమైన వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి పేగులు తీసి మెడలో వేసుకుంటా,కనుగుండ్లలో గోలీలు ఆడుకుంటా,తొండలు ఎక్కిస్తానంటూ తొండి మాటలు మాట్లాడుతుండడం శోచనీయమని ఎంపీ వద్దిరాజు అన్నారు.ఈ విధమైన వ్యాఖ్యల్ని ఖండిస్తూ మాట్లాడితే ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులపై కేసులు బనాయించి,దాడులకు దిగి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు.ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డిల అధికారిక క్యాంప్ ఆఫీసులు,వాహనాలపై దాడికి దిగి విధ్వంసం చేయడం హేయమైన చర్య అని ఎంపీ రవిచంద్ర అన్నారు.గౌరవప్రదమైన కేంద్ర మంత్రి హోదాలో ఉండి శాంతిభద్రతలు పరిరక్షించాల్సిన సంజయ్ ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న సమయంలో ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తే విధంగా వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు.ఇకనైన అనవసరమైన,అనుచితమైన మాటలకు స్వస్తి చెప్పి కేంద్రం నుండి రాష్ట్రాభివృద్ధికి మరిన్ని నిధులు తేవడం దృష్టి సారించాల్సిందిగా సంజయ్, రేవంత్ రెడ్డిలకు ఎంపీ వద్దిరాజు హితవు పలికారు.

## మైసమ్మ తల్లి ఆలయంలో ద్వాజస్తంభ ఆవిష్కరణ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**పెద్దపల్లి జిల్లా: మే 7 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై వెలసిన కట్ట మైసమ్మ తల్లి ఆలయ ఆవరణంలో బుధవారం ద్వాజస్తంభాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొని కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ద్వాజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోగా, మహిళలు ప్రత్యేకంగా బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ పరిసరాలు భక్తజనాలతో కళకళలాడగా, స్థానిక యువకులు ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అన్నదాతను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### - మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులందరిని ఆగం చేసింద్రని మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు అనేక తంటాలు పడుతూన్నారని , కొనుగోలు కేంద్రాల వద్ద అన్నదాతలు రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు.

మండుతున్న ఎండలు.. ఆపై కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు లేక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని వాపోయారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల చెంతకే కొనుగోలు కేంద్రాలు ఉండేవని, రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాలో నగదు జమ చెసిన ఘనత కేసీఆర్ దన్నారు.నేడు కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్లననత్తనడకన కొనుగోళ్లు కేంద్రాలు ఉన్నాయిని కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పేరుకుపోయి వారాలు గడుస్తున్నా లారీల రాక లేక, తూకం చేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రైతు పండించిన ప్రతి గింజను కొంటామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో ఆచరణలో విఫలమైంది. 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా రైతులకు కనీసం నీడ సౌకర్యం లేక రైతులు మండుతున్న ఎండలో రోజుల తరబడి రోడ్లపైన, కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షించాల్సి వస్తోంది వాపోయారు. అంతేకాక కేంద్రాల వద్ద రైతులకు గుక్కెడు మంచినీళ్లు అందించే నాథుడే కరువయ్యారని అన్నారు.ప్రభుత్వ వైఖరి తో ఇటీవల రైతులు కల్లల వద్దనే ప్రాణాలు కోల్పోయివడం దురదృష్టకరమని అన్నారు. రైతున్నల పై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వలన పలు కేంద్రాల వద్ద సరిపడా టార్పాలిన్ పట్టాలు కల్పించలేదని మండిపడ్డారు.ముఖ్యంగా మిల్లర్లు తరుగు పేరుతో క్వింటాల్‌కు అధిక మొత్తంలో ధ్యానాన్ని కట్ చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారు. మండిపడ్డారు.వారంలోపు పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి నగదును అదేవిధంగా అదనంగా క్వింటాళ్ల రూ. 500 బోనస్ ను రైతుల ఖాతాల్లో జమ చేయాలని శివరాజ్ పాటిల్ డిమాండ్ చేశారు.

# దుండిగల్ గండి మైసమ్మ ఏరియాలో అక్రమ నిర్మాణాలు

### కొత్తగా వచ్చిన కమిషనర్ కి మా విన్నపం

**దుండిగల్ నేషనలిస్ట్ వాయిస్**

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ ఏరియాలో విశ్వ సాయి టౌన్షిప్ వెంచర్లో ఉన్న రోడ్లు న్ అక్రమంగా రోడ్డును రిజిస్ట్రేషన్ చేసుకొని దానిని కబ్జా చేసుకొని రేకుల షెడ్డు నిర్మించుకున్నారు గత పాత కమిషనర్ ఉన్నప్పుడు ఐదు నెలల నుంచి మొరా పెట్టుకుంటున్నామ్ ఎప్పుడూ చెప్పిన వాళ్లు చేసిన పని ఆక్రముగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పడం జరిగినది షోకాజ్ నోటీసులు ఇచ్చినారు తదుపరి ఇరుపక్షాల మున్సిపాలిటీ ఆఫీసుకు రమ్మని చెప్పారు ఇది మీరు షెడ్డు వేసినచో కూలగొడతామని చెప్పారు అందరి సమక్షంలో దానిని బే కతర్ చేసి రాత్రిపూట షెడ్డున్ నిర్మించుకున్నారు రోడ్డులో బై నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసుకొని 225/ఈూ 191/ఈూ దానిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ప్లాట్ నెంబర్225 191 రిజిస్ట్రేషన్ చేసుకున్న సంవత్సరం 2016లో చేసుకున్నారు దానిని బై నెంబర్ వేసి 225 ఈూ 191 ఈూ బై నెంబర్ వేసి 2025 సంవత్సరంలో దీనిని చేసుకున్నారు అక్రమంగా చేసుకున్నారు ఇంతకుముందు ఉన్న కమిషనర్ కి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కి ఎన్నోసార్లు మొర పెట్టుకున్నామ్ 2025 సంవత్సరం నుండి నవంబర్ ఇప్పటివరకు పోరాడుతున్నాము భారీ షెడ్డు వేసినారు దీనిని వెంటనే మున్సిపల్ అధికారులు కమిషనర్ చర్య తీసుకోవాలని కోరుతున్నాము పాత కమిషనర్ ఉన్నన్ని రోజులు ఏమి పట్టించుకోవడం లేదు కాలయాపన చేశారు దీనికి ఏసిపి శ్రీనివాస్ మేము ఎప్పుడు పోయినా కూలగొడతామని చెప్పారు ఇప్పటివరకు ఏం చర్య తీసుకోలేదు దీనిని కొత్తగా వచ్చిన కమిషనర్ కి మా విన్నపం చేసినాము రేపు ఉదయం 11 గంటలకు వస్తానని చెప్పాడు విశ్వ సాయి టౌన్షిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి జనరల్ సెక్రటరీ నర్సింహా రాజు జెయింట్ సెక్రటరీ నాయుడు పాల్గొనడం జరిగినది



# యశోదమ్మకు నివాళులర్పించిన రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ

**పెబ్బేరు, మే7 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, అమ్మ యశోధమ్మ ఇటీవల మరణించారు. వనపర్తి మండలం కడుకుంట్ల సొంత గ్రామంలో ఏర్పాటు చేసిన యశోదమ్మ దశదిన కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణలు పాల్గొని నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, మధు గౌడ్ కుటుంబానికి, యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి మాధవరావు, కార్యదర్శి బి.రాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి కొంతం ప్రశాంత రాష్ట్ర అవుట్ సైడ్ కో కన్వీనర్ శ్రీనివాసరావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, కార్యదర్శి సురేష్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కాటన్ నాగరాజు గౌడ్, కార్యదర్శి సతీశ్రెరెడ్డి, యూనియన్ జిల్లా నాయకులు కొల్లాపూర్ రాజు, శ్రీధర్, మన్యం ,నాగేంద్ర చారి తిరుపతయ్య సాగర్, నటరాజ్, కృష్ణయ్య, పెబ్బేరు ప్రెస్ క్లబ్



అధ్యక్షులు బాలవర్ధన్, నాయకులు రాజేంద్రప్రసాద్, రమేష్, ప్రకాష్ తైలం అరుణ్ కుమార్, ఎస్వి రమేష్, చిన్నంబాయి భాను ప్రకాష్, అశోక్, శ్రీరంగాపురం వేణు, నరేష్, తదితరులు నివాళులర్పించారు.

# బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మే 7.**



ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ముప్పు అని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. అనునిత్యం ప్రజల సమస్యల పట్ల పోరాడుతున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన తప్పుడు ఆరోపణలను ఖండించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బండి సంజయ్ అనుచరులు వీధి రౌడీల్లాగా విధ్వంసాన్ని సృష్టిస్తూ భయానక వాతావరణ కల్పిస్తూ కరీంనగర్ ఎమ్మెల్యే కార్యాలయంపై దాడి చేయడం అనేది సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్నవారే హింసను ప్రోత్సహించడం,పోలీసుల సమక్షంలోనే దాడులు జరగడం చూస్తుంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఏ విధంగా పనిచేస్తుందనేది తెలుస్తుందని హోం మంత్రి లేకనే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయని మండిపడ్డారు.మా నాయకులపై ఎన్ని కుట్రలు చేసినా,ఎన్ని దాడులు చేసినా బిఆర్ఎస్ పార్టీ వెనుకడుగు వేయదని, ప్రభుత్వ వైఫల్యాల పట్ల,ప్రజల సంక్షేమం కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఇటువంటి విధ్వంసకర అరాచక రాజకీయ వ్యవస్థకు బుద్ధి చెప్పే సమయం దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

# చెక్ పోస్ట్ ల దగ్గర అప్రమత్తంగా ఉండాలి

### - డీఎస్పీ నల్లపు లింగయ్య

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి, నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలి. రబి సీజన్ లో వరి కొనుగోళ్ల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు అక్రమంగా ధాన్యం రాకుండా నిరోధించేందుకు, అలాగే బక్రీద్ పండుగ నేపథ్యంలో పశు వుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా పరిధిలో మొత్తం ఏడు చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా కర్ణాటక, నారాయణపేట బోర్డర్ లోని కృష్ణ బోర్డర్ చెక్పోస్టును డిఎస్పీ నల్లపు లింగయ్య తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను, సిబ్బందిని పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల పూర్తి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే వీడియో రికార్డింగ్తో తనిఖీలు కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా సరిహద్దు మార్గాలన్నింటిపై నిరంతర నిఘా ఉంచి, గ్రామీణ మార్గాలు సహా అన్ని ప్రవేశ దారుల్లో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని తెలిపారు. అక్రమంగా వరి ధాన్యం రాకుండా, పశువుల అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో చెక్పోస్ట్ల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తగినంత మంచినీరు తీసుకోవాలని, వేడి నుండి రక్షణ కోసం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని డీఎస్పీ స్పష్టం చేశారు. డీఎస్పీ తో పాటు కృష్ణ ఎస్సై నవీద్ ఉన్నారు.



# పర్సనల్ మేనేజర్ తిరుపతి నీ సన్మానించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 07.**

మణుగూరు నుండి కొత్తగూడెం ఏరియా కు ట్రాన్స్ఫర్ మీద వచ్చిన పర్సనల్ మేనేజర్ తిరుపతిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాపు కృష్ణ ముఖ్య ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఏ సమస్య అయినా పారదర్శకంగా పరిష్కరించాలని ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలని తిరుపతి ని కోరడం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు వసికార్ల కిరణ్, కాగితపు విజయ్ కుమార్ , బూర్గుల రవికుమార్ , మాదాసు ఈశ్వరయ్య, ఫిట్ సెక్రటరీ సూరజ్, వెంకటేశ్వర్లు, మురళి,విద్యాసాగర్, శ్రీకాంత్, తిరుపతి, అన్వర్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**



మండలంలోని రైతు వేదిక లో శుక్రవారం ఉదయం 8:30 గంటలకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని గురువారం ఓ ప్రకటనలో ఏఓ సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు హాజరు అవుతున్నారన్నారు. కావున అందరూ రైతులు పంట పొలాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు అని పరిష్కారాలు పొందాలని సూచించారు. కాబట్టి రైతులందరూ ఈ కార్యక్రమంను సద్వి నియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

# గంధం పెంటమ్మ కి ఘన నివాళులు!! ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్, ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధం గట్టయ్య మాదిగ తల్లి అయిన గంధం పెంటమ్మ నిన్న సాయంత్రం అనారోగ్యం కారణంగా ఇంద్ర కాలనీలో తన నివాసంలో మరణించడం జరిగింది.ఈ రోజు వనపర్తి పట్టణం ఇంద్ర కాలనీ లోని గంధం పెంటమ్మ స్వగృహం లో వారి పార్థివదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్, ఎం ఎస్ ఎఫ్, జిల్లా బృందం ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ , ఎం ఈ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, ఎం ఈ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎమ్మార్పీఎస్ , సీనియర్ నాయకులు కేశపోగు కేశవులు, ఎం ఈ ఎఫ్ నాయకులు గొర్ల బలరామ్, ఎం ఈ ఎఫ్ ప్రధాన కార్యదర్శి సిరిన్ ,తదితరులు పాల్గొన్నారు.



# మామడ మండల న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి మండల కార్యదర్శి గా శివరాత్రి బంగారయ్య . నియామకం

**మామడ మే 07 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**



సమాచార హక్కు చట్టం-2005 (ఆర్ టి ఐ) పై ప్రజల్లో అవగాహన కల్పించి, సామాజిక పారదర్శకత కోసం కృషి చేస్తున్న న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి తన కార్యకలాపాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లాలో సంస్థను బలోపేతం చేసేందుకు నూతన నియామకాన్ని చేపట్టింది.

**నియామక వివరాలు:**

సంస్థ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు చాపల కిరణ్ కుమార్ ఆమోదం తో, రాష్ట్ర సహాయ కార్యదర్శి పుచ్చుల నాగేష్ పర్యవేక్షణలో ఈ నియామకం జరిగింది. నిర్మల్ జిల్లా, మామడ మండల కార్యదర్శి గా శివరాత్రి బంగారయ్య, గ్రామం న్యూ సాంగ్వి ని నియమిస్తూ సమితి ఉత్తర్వులు జారీ చేసింది.

**బాధ్యతలు:**

ఈ సందర్భంగా సమితి నాయకత్వం మాట్లాడుతూ.. శివరాత్రి బంగారయ్య తన అంకితభావం, నిబద్ధతతో సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా: సమాచార హక్కు చట్టం-2005 పై ప్రతి పౌరుడికి అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి సమితి యొక్క ఆశయాలను, భావజాలాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. నిబద్ధతతో పనిచేస్తూ సామాజిక చైతన్యానికి తోడ్పడాలని వేల్పూరు మండల కార్యదర్శి గా నియమితులైన శివరాత్రి బంగారయ్య ను న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి ఘనంగా స్వాగతం పలుకుతోంది.

# వేల్పూరు మండల న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి మండల కార్యదర్శి. కామని పురుషోత్తం నియామకం

**వేల్పూరు మే 06 నేషనలిస్ట్ వాయిస్**



సమాచార హక్కు చట్టం-2005 (ఆర్ టి ఐ) పై ప్రజల్లో అవగాహన కల్పించి, సామాజిక పారదర్శకత కోసం కృషి చేస్తున్న న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి తన కార్యకలాపాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో సంస్థను బలోపేతం చేసేందుకు నూతన నియామకాన్ని చేపట్టింది.

**నియామక వివరాలు:**

సంస్థ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు చాపల కిరణ్ కుమార్ ఆమోదం తో, రాష్ట్ర సహాయ కార్యదర్శి పుచ్చుల నాగేష్ పర్యవేక్షణలో ఈ నియామకం జరిగింది. నిజామాబాద్ జిల్లా, వేల్పూరు మండల కార్యదర్శి గా కామని పురుషోత్తం , గ్రామం బి సి కాలనీ వేల్పూరు ని నియమిస్తూ సమితి ఉత్తర్వులు జారీ చేసింది.

**బాధ్యతలు:**

ఈ సందర్భంగా సమితి నాయకత్వం మాట్లాడుతూ.. కామని పురుషోత్తం తన అంకితభావం, నిబద్ధతతో సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా: సమాచార హక్కు చట్టం-2005 పై ప్రతి పౌరుడికి అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి సమితి యొక్క ఆశయాలను, భావజాలాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. నిబద్ధతతో పనిచేస్తూ సామాజిక చైతన్యానికి తోడ్పడాలని వేల్పూరు మండల కార్యదర్శి గా నియమితులైన కామని పురుషోత్తం ను న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి ఘనంగా స్వాగతం పలుకుతోంది.

# బీజేపీ జనాగ్రహ సభను విజయవంతం చేయండి

## బిజెపి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప

కృష్ణ నేషనలిస్ట్ వాయిస్

హైదరాబాదులోని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో మే 10న ఏర్పాటు చేసిన జనాగ్రహ సభను విజయవంతం చేయాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ దీక్షిత్ కుమార్ & మండల బిజెపి అధ్యక్షులు నల్లే నర్సప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం మండలంలో మండల అధ్యక్షులు అధ్యక్షతన కృష్ణ మండల కేంద్రంలో చలో పెరేడ్ గ్రౌండ్ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాగ్రహ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ హాజరై రాష్ట్రంలో దాదాపు 7800 - 8000 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయనున్నారని వారు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ లోనే దాదాపుగా 300 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కృష్ణ మండలం లోని గుడేబల్లూర్ నుండి మహబూబ్నగర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి పనుల ప్రారంభోత్సవం మరియు కృష్ణ మీదుగా వెళ్లే వాడి నుండి గుంతకల్లు వరకు వెళ్లే నాలుగు రైల్వే లైన్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన అంకురార్పణ చేస్తారు. కాబట్టి పార్టీ శ్రేణులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జనాగ్రహ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన పైన, ఇటీవల పార్లమెంట్ లో ఆడవారికి 33 శాతం రిజర్వేషన్ ను కల్పించి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని మహిళా బిల్లును మోడీ ప్రభుత్వం తీసుకువస్తే ఆ బిల్లును పార్లమెంటులో వీగిపోవడానికి కారణమైన కాంగ్రెస్ కుటిల రాజకీయం యావత్ తెలంగాణ కు వినిపించేలా ఈ సభ ద్వారా మోడీ కాంగ్రెస్ పార్టీని నిలదీయడానికి వస్తున్నారని ఆయన అన్నారు. దేశాన్ని గతంలో దాదాపు 60 ఏళ్లు గా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని అదోగతి పాలు చేసిందని ఆయన మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని వికసిత్ భారతే




లక్ష్యంగా పనిచేస్తున్నారని అందులో భాగంగానే తెలంగాణలో అభివృద్ధి పనుల ప్రారంభించడానికి వస్తున్నారని మోడీ మూడవసారి ప్రధాని అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి కనుక మండలంలోని అన్ని బూత్ ల నుండి పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షిత్, మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, మాజీ అధ్యక్షులు జెగ్గిలి ఉసెనప్ప మండల ఉపాధ్యక్షులు డీకే కిష్టప్ప, మల్లారెడ్డి గౌడ,ప్రధాన కార్యదర్శులు నారాయణ బాట్, డి రాఘవేంద్ర, సీనియర్ నాయకులు సచిన్ బాట్,శంకరయ్య శెట్టి మండల నాయకులు సబూగౌడ్, గురుపు మల్లేష్,అలిగేరి శివాజీ, నక్క తాయప్ప, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పనిముట్లను పంపిణీ చేసిన -సర్పంచ్, ఉప సర్పంచ్ లు

### - పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

నేషనలిస్ట్ వాయిస్ మే 07, పినపాక ప్రతినిధి.

మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(వీ+చీ=జు+టా) కింద పనిచేసే రోజువారి కూలీలకు పనిముట్లు, గడ్డపార, ప్లాస్టిక్ బేషన్ లను పంపిణీ చేసిన సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో కూలీలకు ఉపాధి పని కల్పించడంతో పాటు, వారి పనికి కావాల్సిన పనిముట్ల అందజేయటం అలాగే పని ప్రదేశంలో రక్షణ ప్రమాణాలు పాటించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఉపాధి కూలీలను పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న గొప్ప నాయకుడు అన్నారు... ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి శ్రీకాంత్, గ్రామీణ ఉపాధి హామీ పని మెట్లు శ్రావణి సాయి, వినీత, సుస్మిత మరియు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు...



# కరీంనగర్ నగర రూపురేఖలు మార్చే దిశగా భారీ అడుగు

## 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (ఖజఖీ)' కింద సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలకు ఆమోదం

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

రూ: 1,150 కోట్ల అభివృద్ధి ప్రణాళికలతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం : మేయర్ కొలగాని శ్రీనివాస్ కరీంనగర్ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (ఖతీఝఅ జష్ఘుశ్రీశ్రీవఅస్త్రవ ఖీబఅఅ - ఖజఖీ) కింద రూ.1,150 కోట్ల విలువైన సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రతిపాదనలపై చర్చించి ప్రభుత్వానికి పంపించేందుకు నగరపాలక సంస్థ కార్యాలయంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించగా, సభలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ "కరీంనగర్ నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ తరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడం అత్యవసరం. ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, సుందరీకరణ, స్మార్ట్ సిటీ తరహా అభివృద్ధి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనలు రూపొందించాం. కరీంనగర్‌ను తెలంగాణలోనే ఆదర్శ నగరంగా నిలపడం మా లక్ష్యం" అని తెలిపారు.



**ప్రధాన ప్రతిపాదనలు ఇవే**

cనగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ మరియు ఆధునీకరణ cఆధునిక డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం cట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి జంక్షన్ అభివృద్ధి పనులు cఅండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ మరియు స్టార్మ్ వాటర్ లైన్లు cస్మార్ట్ వీధి దీపాలు, గ్రీన్ కారిడార్లు cచెరువుల అభివృద్ధి, నగర సుందరీకరణ cపార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ప్రజా వినియోగ వసతులు cభవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర పట్టణ ప్రణాళిక ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం పార్టీలకతీతంగా నగర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనలకు మద్దతు తెలిపిన కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు అధికారులకు మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తాం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని..కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఆ అవకాశాలను కరీంనగర్‌కు తీసుకురావడమే తమ లక్ష్యమని మేయర్ పేర్కొన్నారు. నగరానికి అవసరమైన ప్రతి రూపాయి నిధిని సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ అనుమతులు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి, అనుమతులు పొందిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని మేయర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇంజనీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.



# గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడి

### బిజెపి కార్యకర్తుల గుండాల్లో దాడులు చేయడమేంటి

### మండిపడ్డ కెటిఆర్ ,హరీష్ రావులు

హైదరాబాద్,మే7 నేషనలిస్ట్ వాయిస్

కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతున్నారంటూ బండి సంజయ్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. 'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బండి సంజయ్ అనుచరుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ పట్టణంలో బీజేపీ గుండాలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేసి కిటికీల అద్దాలు పగులగొట్టారని తెలిసిందే. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి నాయకులు, కార్యకర్తల యోగక్షేమాల అడిగి తెలుసుకున్నారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కరీంనగర్‌లో దాడులతో ఉద్రిక్తత

### గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి

### కౌశిక్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం

### లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు

కరీంనగర్,మే7 నేషనలిస్ట్ వాయిస్

కరీంనగర్ పట్టణంలో ఉ ద్రిక్తత చోటుచేసుకుంది. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉద్రిక్తతలకు కారణమయ్యాయి. బీజేపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేశారు. కిటికీల అద్దాలు పగులగొట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. దీంతో హుజురాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంలోకి బీజేపీ శ్రేణులు చొచ్చుకెళ్లారు. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. బీజేపీ కార్యకర్తలపై బీఆర్ఎస్ శ్రేణులు కర్రలతో దాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. బీజేపీ శ్రేణులను అరెస్ట్ చేసి.. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను క్యాంప్ కార్యాలయానికి తరలించి, గేట్లు మూసేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కౌశిక్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో బీజేపీ శ్రేణులు ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ఉదయం కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు పాడి కౌశిక్‌రెడ్డి కారు అద్దాలను ధ్వంసం చేశారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. బీజేపీ శ్రేణులను చెదరగొట్టారు. భారీ బందోబస్తు నడుమ కౌశిక్ రెడ్డిని కరీంనగర్ నుంచి హుజురాబాద్‌కు తరలించారు. హుజురాబాద్ క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా లోపలికి దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. కౌశిక్ రెడ్డి క్యాంప్ కార్యాలయంపై దాడికి యత్నించారు. దీంతో వారిని బీఆర్ఎస్ కార్యకర్తలు, కౌశిక్ రెడ్డి అనుచరులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు ఉండగానే బీజేపీ శ్రేణులు చొచ్చుకురావడంతో కౌశిక్ రెడ్డి అనుచరులు వారిపై కర్రలతో దాడి చేశారు. దీంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం

### నేడు లోక్‌భవన్ ముట్టడికి నిర్ణయం

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు

చెన్నైచెన్నై,మే7 నేషనలిస్ట్ వాయిస్

తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు అంశం ఇప్పుడు రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తోంది. అత్యధిక స్థానాలు సాధించిన టివికె అధినేత విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడంలో గవర్నర్ ఆలస్యం చేస్తుండటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టబోతోంది. గవర్నర్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నేడురాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ గవర్నర్ నిర్ణయాన్ని నిరసిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నేడు చెన్నైలోని గవర్నర్ అధికారిక నివాసం లోక్ భవన్‌ను ముట్టడించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చింది. కేవలం చెన్నైలోనే కాకుండా, రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో భారీ ఎత్తున ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజలు ఇచ్చిన తీర్పును గవర్నర్ కాలరాస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ ఈ నిరసనలకు శ్రీకారం చుట్టింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తీరు కేవలం కాలయాపన చేయడమే నని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా ఉన్న టివికెకి, కాంగ్రెస్ (5 సీట్లు) వామపక్షాల మద్దతు కలిపితే మెజారిటీకి చేరువలో ఉన్నామని, ఈ తరుణంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు. 'ప్రజలు మార్పును కోరుకున్నారు, కానీ గవర్నర్ మాత్రం ఢిల్లీ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు' అని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పిలుపుతో తమిళనాడులో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే టివికె కార్యకర్తలు ఆందోళనలో ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా తోడవడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఎం, సీపీఐ పార్టీలు కూడా ఈ ఆందోళనలకు మద్దతు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అతిపెద్ద పార్టీగా ఉన్న టీవీకే అధినేత విజయ్‌ను వెంటనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించాలని కాంగ్రెస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. గవర్నర్ వ్యవస్థను ఉపయోగించుకుని బీజేపీ రాష్ట్రంలో అస్థిరత సృష్టించాలని చూస్తోందని.. అందుకోసమే, నేటి ఉదయం నుంచే తమిళనాడులోని అన్ని ప్రధాన పట్టణాల్లో కాంగ్రెస్ శ్రేణులు రోడ్ల మీదకు రానున్నాయని కాంగ్రెస్ ప్రకటించింది.

# విజయ్‌ను అడ్డుకుంటున్న కేంద్రం

### ఒక్క సీటున్న బిజెపి రాజకీయం తగదు

### గవర్నర్ తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం

### కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ ఆగ్రహం

చెన్నైచెన్నై,మే7 నేషనలిస్ట్ వాయిస్

తమిళనాడులో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్న 'తమిళగ వెట్రి కజగం' అధినేత విజయ్‌కు కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ పూర్తి మద్దతు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోసం ఎంతో ఆశగా ఓటు వేసినప్పటికీ, నటుడిగా రాజకీయాల్లోకి వచ్చిన విజయ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. తమిళనాడులో వచ్చిన తీర్పు విజయ్ నాయకత్వానికి ప్రజల మద్దతును స్పష్టంగా ప్రతిబింబిస్తోందని ఠాగూర్ పేర్కొన్నారు. గవర్నర్ వెంటనే విజయ్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని, సభలో తన మెజారిటీని నిరూపించుకోవడానికి అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. 'తమిళనాడులో ప్రజలు మార్పు కోసం ఓటు వేశారని మనందరికీ తెలుసు.. ప్రజలు ఒక కొత్త నాయకుడి కోసం ఓటు వేశారు. ఆ పార్టీ నుంచి 108 మంది సభ్యులు ఎన్నికయ్యారు'. అని ఠాగూర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతుతో బలం 113కు చేరిందని, 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో మెజారిటీ మార్కుకు కేవలం కొన్ని సీట్ల దూరంలోనే ఉందని ఆయన గుర్తుచేశారు. 'గవర్నర్ బీజేపీకి చెందిన వ్యక్తి.. ఆయన గతంలో బీజేపీలో పనిచేశారు. ఆయనకు బీజేపీ మనస్తత్వం ఉందని మనందరికీ తెలుసు. విజయ్‌ను ముఖ్యమంత్రిని చేయకూడదన్నదే 'ఢిల్లీ' ఆలోచన'. అని ఆయన ఆరోపించారు. గవర్నర్‌పై బీజేపీ నాయకత్వం నుంచి ఒత్తిడి ఉందని ఠాగూర్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో కేవలం ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నప్పటికీ, బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియను ఆలస్యం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. రాజ్యాంగ సంప్రదాయాలు, ప్రజాస్వామ్య నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా విజయ్‌ను సభలో బలాన్ని నిరూపించుకునే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ ఎంపీ సూచించారు. 'విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి త్వరగా ఆహ్వానించాలని, సభలో బలాన్ని నిరూపించుకోవడానికి అనుమతించాలని భావిస్తున్నా.. అదే న్యాయం.' అని ఠాగూర్ అన్నారు.

# ఎం.ఎల్.ఏ గంగుల క్యాంప్ ఆఫీస్ పై బీజేపీ దాడిని సిపిఐ ఖండిస్తుంది

## విమర్శలకు సమాధానం చెప్పలేక దాడులు చేయడం సిగ్గుచేటు

## సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్


**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో కరీంనగర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బిజెపి నాయకులు కర్రలతో దాడి చేయడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు ఎంపీ బండి సంజయ్ పై చేసిన విమర్శలపై బీజేపీ నాయకులు ప్రతి విమర్శ చేయకుండా,వారికి సమాధానం చెప్పలేక సహనం కోల్పోయి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై,గంగుల కమలాకర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంపై బిజెపి నాయకులు కర్రలతో దాడి చేయడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం సిగ్గుచేటని,బాధ్యత గల ఎంపీ,కేంద్రమంత్రి బండి సంజయ్ తనను విమర్శిస్తే దాడులు చేయాలని వారి కార్యకర్తలకు ఏమైనా శిక్షణ ఇస్తున్నారా అనేది అనుమానంగా ఉందని, ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ ను దాడులతో అల్లర్లు లేపి శాంతియుత వాతావరణం లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దాడి జరిగింది బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అని చూడకుండా ఆ క్యాంప్ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయమని చూడకుండా దాడికి పాల్పడ్డారు.దాడి చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు దాడి చేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# విప్లవ వీరుడు సీతారామరాజుకు ఘనంగా నివాళులు

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**



రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వలస వాదుల గుండెల్లో దడ పుట్టించిన మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజుమనందరికీ ఆదర్శప్రాయుడని డి పీ ఆర్ టి యు నాయకులు బూరుగు జమలయ్య అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ముష్కరుల నుండి భారతదేశ వి ముక్తి కోసం, గిరిజన హక్కుల కోసం సాయుధంగా పోరాడి బ్రిటిష్ ముష్కరల చేతుల్లో చంపబడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆదర్శం మనందరికీ ఆచరణ నీ యమని అన్నారు. అల్లూరి సీ తా రామరాజు 18 97 జూలై నాలుగున జన్మించాడు.19 24 మే ఏడవ తేదీన మరణించాడు. గురువారం నాడు మండలంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని గంపలగూడెం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళు లర్పించారు.

# చలివేంద్రం ను ప్రారంభించిన సర్పంచ్ భూక్య చిన్నయ్య నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

రఘునాథ్ పాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో గౌరవ సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ ఆధ్వర్యంలో చలివేంద్రం పాయింట్ ను ప్రారంభించడం జరిగింది.వేసవికాలంలో జనాలకు నీళ్ల సమస్యలు ఉండకుండా ముందే గ్రహించి చలివేంద్రం పాయింట్ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఉపాధి హామీ కూలీలకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో వాళ్ళ దాహం తీర్చడం కోసం ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ సూచించారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ భీమ్లా నాయక్ , పంచాయతీ కార్యదర్శి సిరిగిరి రూప దేవి ,నాలుగో వార్డ్ మెంబర్ గుగులోత్ గణేష్ ,భూక్యా బీమా, భూక్యా నాగేష్, భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో స్టేట్ టాపర్స్ ని అభినందించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 595 586 586 585 581 581 580 వంటి రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం పట్ల స్థానిక ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి త్రివేణి విద్యార్థులని అభినందించి భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో కూడా అత్యుత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులని ఎంపీ అభినందించడం పట్ల త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మా పాఠశాల నుండి 580 కి పైగా 9 మంది,570 కి పైగా 18 మంది,560 కి పైగా 37మంది 550 కి పైగా 52 మంది,500 కి పైగా 159 మంది విద్యార్థులు ఉన్నారని ఎంపీకి వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా విద్యార్థినీ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# హిందువుల మనోభావాలను దెబ్బతీసిన సురేఖ రాజీనామా చేయాలి

- హిందువుల ఆరాధ్యదైవం శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
- దేవాదాయ శాఖ మంత్రివై ఉండీ ఇంత విషం చిమ్ముతావా...
- సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే ఎక్కడికక్కడే అడ్డుకుంటాం..
- వచ్చేజన్మలో ముస్లింనై పుడతా అన్న గత ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఓటర్లు ఏ గతి పట్టించారో తెలుసుకో..
- మంత్రి పదవిని కాపాడుకోవడానికే ఇలాంటి వ్యాఖ్యలు.
- ఉమ్మడి జిల్లాకు ప్రధాని మోదీ ఇచ్చిన నిధులు కనిపించడం లేదా..
- మామునూరు ఎయిర్‌పోర్టు, స్మార్ట్ నిధులు, హృదయ్ నిధులు కనించడం లేదా..
- గిరిజన యూనివర్సిటీ, రైల్వే ఫ్యాక్టరీ ఎవరిచ్చారో చెప్పగలవా..
- మా మోదీ హిందీలో మాట్లాడితే.. మీ రాహుల్ గాంధీ తెలంగాణలో మాట్లాడిందేమిటీ...

బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులు రాజు అడిచెర్ల ధ్వజం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

'శ్రీరాముడిని పూజిస్తే పైసలు రాలుతాయా..' అంటూ హిందువుల ఆరాధ్యదైవంపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడడం సిగ్గుచేటని బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులు రాజు అడిచెర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి సురేఖ వ్యాఖ్యలపై మంగళవారం ఆయన స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి బేషరతుగా హిందు సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పి, వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, లేదంటే ఆమెను ఎక్కడికక్కడే అడ్డుకుంటామని హెచ్చరించారు. దేవాదాయ శాఖ మంత్రి అయి ఉండీ హిందూ దేవుళ్లను అవమానించడమే కాక, ఇంత విషం చిమ్ముతావా అంటూ రాజు అడిచెర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే వచ్చే జన్మలో ముస్లింనై పుడతా అంటూ హిందువును అవహేలన చేయగా.. అతడికి ఓటర్లు తమ ఓటు తగిన బుద్ధిచెప్పిన విషయం గుర్తు తెచ్చుకో అంటూ మంత్రికి హితవు పలికారు. కాంగ్రెస్‌కు హిందువులంటే ఎంత చెలకనో మరోసారి తేటతెల్లమైందన్నారు. మంత్రి సురేఖ తన పదవిని కాపాడుకోవడానికే ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని రాజు అడిచెర్ల పేర్కొన్నారు.




### కేంద్ర నిధులు కనిపంచడం లేదా మంత్రి

రాష్ట్రంలో ఇద్దరు కేంద్రమంత్రులున్నా.. జిల్లాకు నిధులు తేవడం చేతకాదా అన్న వ్యాఖ్యలపై రాజు అడిచెర్ల ఘాటుగా స్పందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర నిధులు కనించడం లేదా అంటూ ప్రశ్నించారు. మామునూరు ఎయిర్‌పోర్టు, స్మార్ట్ సిటీ నిధులు, హృదయ్ నిధులు, గిరిజన యూనివర్సిటీ, రైల్వే ఫ్యాక్టరీలు ఎవరిచ్చారో చెబుతావారా అంటూ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు పాలించడం చేతకాక, మతాల చిచ్చుపెడుతున్నది కాంగ్రెస్సే నంటూ మండిపడ్డారు.

### మోదీ హిందీ మాట్లాడితే రాహుల్ మాట్లేది ఏమిటి...?

ఇక్కడి బీజేపీ నాయకులు ప్రధాని మోదీని పిలిపిస్తారు.. నాలుగు ముక్కలు హిందీలో మాట్లాడించి పంపిస్తారు అంటూ మంత్రి సురేఖ వ్యాఖ్యపై సైతం రాజు అడిచెర్ల తనదైన శైలీలో నిలదీశారు. మరి మీ రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చినప్పుడు ఏ భాషలో మాట్లాడుతారో... వరంగల్ వచ్చినప్పుడు ఏ భాషలో మాట్లాడారో మరిచిపోయారా అంటూ ధ్వజమెత్తారు.

# సాకి చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించిన : ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**

చెరువుల సంరక్షణ కోసం శరవేగంగా గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపడుతున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను గురువారం ఉదయం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని దోషం చెరువులలోను ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో అతి త్వరలో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.గుర్రపు డెక్క తొలగించడం వలన చెరువు నీటి సామర్థ్యం పెరగడంతో పాటు చెరువుల పరిశుభ్రత మెరుగుపడటం, భూగర్భ జలాలు మట్టం పెరగడం వంటి లాభాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నివార్తి, ఎట్టయ్య, టప్పు కుమార్, నర్రా బిక్షపతి, వెంకటేష్, సత్తయ్య, రామ్మోహన్, ఏఈ ఫైజాన్, తదితరులు పాల్గొన్నారు.



# తాటి చెట్టు కూలి రైతు మృతి బొడ్డుగూడెంలో విషాదం

**నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం మే 07**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పొలంలో తాటి చెట్లను తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు కూలి మీదపడటంతో ఓ రైతు మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన చుక్క బిక్షం (40) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తన వ్యవసాయ భూమిలో సాగునీటి కోసం ఇటీవల బోరు వేయించుకున్నాడు. పొలంలో ఉన్న తాటి చెట్లను తొలగించే పనులు గురువారం చేపట్టిన సమయంలో ప్రమాదం జరిగింది. చెట్టును తొలగిస్తుండగా ఒక్కసారిగా తాటి చెట్టు అతనిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఓ కూతురు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. గ్రామస్తులు బిక్షం మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



# ట్రాక్టర్ ఢీకొనే వ్యక్తి మృతి

**చిట్యాల మే 7 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో వ్యవసాయ భూమిలో పత్తి కర్ర తీస్తుండగా ట్రాక్టర్స్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు వివరాల్లోకి వెళితే జడలపేట గ్రామానికి చెందిన జినుకల శ్రీనివాస్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మిన్నాపురం రమేష్ యజమానికి కూలీ పని నిమిత్తం పనికి వెళ్ళిన క్రమంలో ఎండకు సేద తీరేందుకు చెట్టు కింద కూర్చొని ఉన్నాడు అదే సమయంలో నైన్ పాక గ్రామానికి చెందిన కొంగ్రె శ్రీను కి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పవన్ బిక్కనూరు మొగిలి పత్తి చేను పత్తి కట్టే పీకుతున్న క్రమంలో అతనిపై దూసుకు వెళ్లడంతో అక్కడికీ అక్కడే మృతి చెందాడు మృతుడికి ఇద్దరు కుమారులు భార్య ఉన్నట్లు తెలిపారు శ్రీను మృతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి



# పరిటాల కేఫ్ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 7**

ఖమ్మం నగరం బైపాస్ రోడ్డు 50 డివిజన్ లో పరిటాల రవీందర్ పరిటాల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన పరిటాల కేఫ్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి దిశగా ఆలోచించాలని కాఫీ టీ ప్రియులకు నాణ్యమైన సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభ కార్యక్రమలో డిసిసి జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హాజరై కేఫ్ నిర్వాహకులకు అభినందించారు. ఈ సందర్భంగా కేఫ్ నిర్వాహకులు పరిటాల రవీందర్ సురేష్ అతిథులను సెలవులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ మెరిగల వెంకటేష్ కొంచెం ద్రౌపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ ప్రవీను పొదిల కొండ తదితరులు పాల్గొన్నారు.









# క్లారిటీ లేకుంటే టాప్ ప్లేయర్స్ ఉన్నా వేస్ట్: రిషభ్ పంత్

క్లారిటీ లేకుండా క్రికెట్‌లో రాణించడం కష్టమని లక్నో సూపర్ జెయింట్స్(ఎల్ఎస్‌జీ) కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. స్పష్టత లేనప్పుడు జట్టులో ఎంత పెద్ద ప్లేయర్లు ఉన్నా వృథానేనని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో లక్నో వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన రిషభ్ పంత్.. తమ జట్టును గాయాల బెడద వేధిస్తోందని తెలిపాడు. దాంతో తుది జట్టులో పలు మార్పులు చేశామని వెల్లడించాడు. 'మా జట్టులో కొందరు ఆటగాళ్లకు గాయాలయ్యాయి. అందుకే ఇంగ్లిస్ స్థానంలో అర్షిన్ కుల్కర్ణి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లిస్‌కు స్వల్ప గాయమైంది. మోహ్సిన్‌కు కూడా చిన్న గాయమైంది. దాంతో మణిమారన్ సిద్ధార్థ్ స్థానంలో షాబాజ్ అహ్మద్ బరిలోకి దిగాడు. మేం మరింత క్లారిటీతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం. మేమంతా అగ్రశ్రేణి ఆటగాళ్లమని మాకు తెలుసు. కానీ కొన్నిసార్లు క్రికెట్‌లో స్పష్టత లోపించినప్పుడు ఇలా పరాజయాలు ఎదురవుతుంటాయి. కాబట్టి చాలా వరకు మేం స్పష్టత గురించి మాట్లాడుకుంటున్నాం. బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా కొన్ని మార్పులు ఉన్నాయి. కాబట్టి వీటిని పరిష్కరించి వచ్చే సీజన్ నాటికి సిద్ధమవుతామని ఆశిస్తున్నాం. టీ20 క్రికెట్‌లో స్థిరమైన వాతావరణం ఉండటం చాలా అవసరం. కానీ అదే సమయంలో మార్పులు అవసరమైనప్పుడు ఆ మార్పులు చేయగలగాలి. ఎందుకంటే ప్రతిసారీ ఒకే పని చేయడం వల్ల ఒకే రకమైన ఫలితం రాకపోవచ్చు. కాబట్టి కొన్నిసార్లు కొత్తగా ప్రయత్నించాలి. ముఖ్యంగా ప్రస్తుతం మేం ఉన్న స్థితిలో ప్రయోగాలు చేయడం తప్పేం కాదు. ఇది 180-190 స్కోరు వచ్చే వికెట్‌లా కనిపిస్తోంది. గతంలో జరిగిన చాలా మ్యాచ్‌ల కంటే ఇది మెరుగైన వికెట్.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన రజత్ పాటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. 'చిన్నస్వామి స్టేడియం తరహాలో ప్రేక్షకుల గోల లేకపోయినా.. ఇప్పటికీ సందడిగానే ఉంది. ఇది గట్టి ఉపరితలం అని నేను భావిస్తున్నా. ఇది నల్ల రేగడి నేల పిచ్. పైగా ఇక్కడ గత 4-5 మ్యాచ్‌ల్లో తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. మేం ప్రత్యర్థిని వీలైనంత తక్కువ స్కోరుకు పరిమితం చేయడానికి ప్రయత్నిస్తాం.గత మ్యాచ్ తర్వాత మాకు సుదీర్ఘ విరామం లభించింది. అందరూ మంచి మానసిక స్థితిలో కనిపిస్తున్నారు. ఆరు ఏడు రోజుల కష్టపడి చేసిన శిక్షణ తర్వాత మేం మళ్లీ కలిశాం. నేను చెప్పినట్లుగా.. టోర్నీ ఆసాంతం అందరూ బాగా రాణిస్తున్నారు. మేం ఈ గేమ్ కోసం ఎదురుచూస్తున్నాం. మేం పాత జట్టుతోనే బరిలోకి దిగుతున్నాం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.

# అమన్‌ప్రీత్ గిల్ మృతి



భారత క్రికెట్ రంగంలో తీవ్ర విషాదం నెలకొంది. భారత అండర్ 19 జట్టు మాజీ ఆటగాడు, మీడియం పేసర్ అమన్‌ప్రీత్ సింగ్ గిల్ (36) బుధవారం చండీగఢ్‌లో కన్నుమూశారు. ఇంత చిన్న వయసులో ఆయన మరణించడం క్రీడలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అమన్ ప్రీత్ సింగ్ గిల్ తన కెరీర్ ఆరంభంలో భారత స్టార్ క్రికెటర్లతో డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకున్నారు. 2007లో విరాట్ కోహ్లీ నేతృత్వంలోని టీమిండియా అండర్-19లో సభ్యుడిగా ఉండేవాడు. రవీంద్ర జడేజా, మనీష్ పాండే వంటి వారితో కలిసి ఆయన ఆడారు. దేశవాళి క్రికెట్లో పంజాబ్ జట్టు తరుపున ఆడుతున్న సమయంలో దిగ్గజా ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ తో కలిసి డ్రెస్సింగ్ రూమ్ ను అమన్ ప్రీత్ సింగ్ పంచుకున్నారు. అమన్ ప్రీత్ సింగ్ అంతర్జాతీయ స్థాయికి చేరుకోకపోయినా, దేశవాళీ క్రికెట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అమన్ ప్రీత్ సింగ్ చేసేవాళ్ల క్రికెట్లో పంజాబ్ జట్టు తరపున 2006 నుంచి 2008 మధ్యలో ఆరు ఫస్ట్ క్లాస్ మ్యాచ్లు ఆడి 11 వికెట్లను పడగొట్టారు. ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్లో అప్పటి కింగ్స్ 11 పంజాబ్.. ప్రస్తుత పంజాబ్ కింగ్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నారు. ఆటగాడిగా రిటైర్ అయిన తర్వాత పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ లో సీనియర్ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా కూడా సేవలందించారు. అమన్ ప్రీత్ సింగ్ గిల్ మరణం వార్త తెలియగానే విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్ సోషల్ మీడియా వేదికగా తమ సంతాపాన్ని ప్రకటించారు. "పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ (పీసీఏ) అమన్ ప్రీత్ మరణాన్ని ధ్రువీకరిస్తూ తాజాగా ఒక లేక విడుదల చేసింది. పంజాబ్ క్రికెట్ ఆటగాడిగా, సెలక్టర్‌గా అమన్ ప్రీత్ సింగ్ చేసిన సేవలు మరువలేనివి. ఆయన అంకితభావం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొంది.

# ప్రతి సిక్సర్‌కు 6 ఇళ్లకు విద్యుత్!

ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంటోంది. మే 9న జైపూర్లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరగనున్న మ్యాచ్‌ను 'పింక్ ప్రామిస్ మ్యాచ్'గా రాజస్థాన్ రాయల్స్ ప్రకటించింది. ఆ జట్టు వరుసగా మూడో ఏడాది 'పింక్ ప్రామిస్ మ్యాచ్'ను నిర్వహిస్తోంది. మహిళల నేతృత్వంలోని సమూల మార్పును ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా మే 9న జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ ప్లేయర్లు తమ సాధారణ జెర్సీకి బదులుగా పూర్తి గులాబీ రంగు జెర్సీని ధరించి మైదానంలోకి దిగనున్నారు. "ఔరత్ హై తో భారత్ హై" (మహిళ ఉంటేనే భారత్ ఉంది) అనే నినాదంతో ఈ కార్యక్రమం సాగుతోంది. ఈ సీజన్ కోసం రూపొందించిన పింక్ జెర్సీకి ఓ ప్రత్యేకత ఉంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన డిజైన్ పోటీలో నాసిక్‌కు చెందిన 19 ఏళ్ల సమీక్ష రామేశ్వర్ ముండాడ రూపొందించిన డిజైన్‌ను ఎంపిక చేశారు. ఈ జెర్సీపై ఉన్న అలల వంటి ఆకృతి.. మార్పు అనేది ఓ వ్యక్తితో మొదలై కుటుంబం, సమాజం అంతటా ఎలా విస్తరిస్తుందో సూచిస్తుంది. అలాగే రాయల్ రాజస్థాన్ ఫౌండేషన్ మద్దతు పొందుతున్న మహిళల పేర్లను కూడా ఈ జెర్సీపై ముద్రించడం విశేషం.ఈ చొరవలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే,, గ్రౌండ్‌లో ప్లేయర్లు ప్రదర్శించే ప్రతిభ నేరుగా సామాజిక మార్పుకు తోడ్పడుతుంది. ఈ మ్యాచ్‌లో ఆటగాళు బాదే ప్రతి సిక్సర్‌కు ప్రతిఫలంగా ఆరు ఇళ్లకు సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని రాజస్థాన్ రాయల్స్ కల్పిస్తుంది. గత రెండేళ్లలో ఈ కార్యక్రమం ద్వారా సుమారు 780 ఇళ్లకు సోలార్ పవర్ అందించారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో మరిన్ని గ్రామాల్లో వెలుగులు నింపాలని జట్టు లక్ష్యంగా పెట్టుకుంది.రాజస్థాన్ రాయల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలోక్ చిత్రే మాట్లాడుతూ.. పింక్ ప్రామిస్ అనేది కేవలం ఓ మ్యాచ్ మాత్రమే కాదని, అది ఒక ఉద్యమమని పేర్కొన్నారు. కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా సమాజంలో మహిళల స్థాయిని పెంచడం, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించడం తమ బాధ్యతని ఆయన అన్నారు. సంభార్ ప్రాంతంలోని మహిళలకు సోలార్ మౌలిక సదుపాయాల నిర్వహణలో శిక్షణ ఇచ్చి, వారిని స్వావలంబన దిశగా ఈ ప్రాజెక్ట్ నడిపిస్తోంది. క్రికెట్ ద్వారా సామాజిక మార్పును తీసుకురావడంలో రాజస్థాన్ రాయల్స్ వేస్తున్న ఈ అడుగులు ప్రశంసనీయం.

# కమిన్స్ కు భారీ ఆఫర్

సన్?రైజర్స్? కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ప్రస్తుతం ఐపీఎల్?లో బిజీగా ఉన్నాడు. గాయం కారణంగా కొన్ని నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన కమిన్స్? బౌలింగ్?తోపాటు కెప్టెన్సీలో ఆకట్టుకుంటున్నాడు. అయితే ఐపీఎల్?లో ఆడుతుండగానే కమిన్స్?కు భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. అతడికి క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు రూ.113 కోట్లు ఆఫర్ చేసిందని సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ పేర్కొంది. రానున్న మూడేళ్లలో క్రికెట్?లో ఐసీసీ కీలక టోర్నమెంట్?లు ఉన్నాయి. వన్డే వరల్డ్?కప్, టీ20 ప్రపంచకప్, టెస్టు ఛాంపియన్?షిప్ లాంటి టోర్నీలు జరగాల్సి ఉన్నాయి. ఇదే సమయంలో కొన్నేళ్లుగా కమిన్స్ అన్ని ఫార్మాట్లలో కెప్టెన్?గా, ప్లేయర్?గా ఆకట్టుకుంటున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్?తోపాటు, ఫ్రాంచైజీ లీగుల్లోనూ రాణిస్తున్నాడు. దీంతో అతడిని ఇంకొంతకాలం ఆస్ట్రేలియా జాతీయ జట్టులో కొనసాగించాలని ఆసీస్ క్రికెట్ బోర్డు భావిస్తుంది. ఈ క్రమంలోనే అతడికి లాంగ్ టర్మ్ కాంట్రాక్ట్ ఆఫర్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. మూడేళ్ల కాలానికి 12 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.113 కోట్లు) భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అంటే ఏడాదికి 4 మిలియన్ డాలర్లు. ఈ బిగ్ డీల్?తో కమిన్స్?తో మూడేళ్లకు అగ్రిమెంట్ చేసుకోవాలని ప్లాన్ చేస్తుందని సమాచారం. ఈ సమయంలో వన్డే, టీ20, టెస్టు మూడు ఫార్మాట్లలో ఆసీస్ జట్టు తరపున తొలి ప్రాధాన్యంగా ఆడేలా ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ ఇది నిజమైతే క్రికెట్ వర్గాల్లో ఇదే భారీ డీల్ అవుతుంది! కమిన్స్?తోపాటు, మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్?తో కూడా ఇలాంటి అగ్రిమెంట్? చేసుకోవాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. 2024లో సన్?రైజర్స్ కెప్టెన్ అయిన తర్వాత కమిన్స్ ఐపీఎల్?లో తనదైన మార్క్ చూపిస్తున్నాడు. జట్టులో డేరింగ్ గేమ్ అప్రోచ్ తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. అప్పట్నుంచి సన్?రైజర్స్ 200ం స్కోర్లు ఈజీగా నమోదు చేస్తోంది.

ఇక ఇదే డాషింగ్ ఆటతీరుతో ఆ సీజన్?లో జట్టును కమిన్స్ ఫైనల్ చేర్చాడు. ఇక ఈ సీజన్?లోనూ అతడు ఆకట్టుకుంటున్నాడు. ఈ క్రమంలో ఐపీఎల్?లోని ఓ ఫ్రాంచైజీ అతడికి భారీ మొత్తంలో ఆఫర్ చేసిందని తెలిసింది. ఆస్ట్రేలియా జట్టును వదిలేసి, వరల్డ్?వైడ్?గా ఉన్న టీ20 లీగ్?ల్లో తమ ఫ్రాంచైజీ తరపున ఆడేందుకు 6.6 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.62 కోట్లు) ఇచ్చేందుకు రెడీ అయ్యిందని సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ పేర్కొంది.ఐపీఎల్ ఫ్రాంచైజీ ఆఫర్?తో ఆసీస్ బోర్డు అప్రమత్తమైనట్లు తెలిసింది. ఈక్రమంలోనే కమిన్స్?తో డీల్ కుదుర్చుకునేందుకు బోర్డు ప్రయత్నాలు చేస్తుందని తెలిసింది. అయితే గతంలో కొందమంది వెస్టిండీస్ స్టార్ ప్లేయర్లు జాతీయ జట్టును కాదని ఫ్రాంచైజీ క్రికెట్ ఆడేందుకు అగ్రిమెంట్లు చేసుకున్నారు. దీంతో విండీస్ జాతీయ జట్టు ఇబ్బందులు ఎదుర్కొంది. అందుకే తమకు ఈ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ఆసీస్ బోర్డు అప్రమత్తమైనట్లు సమాచారం!దీనిపై క్రికెట్ ఆస్ట్రేలియా హెడ్ జేమ్స్ అల్సోప్ప్ స్పందించారు. తమ జట్టులోని స్టార్ ప్లేయర్లు ఆర్థికపరమైన భద్రత, భారీ రెమ్యూనరేషన్స్?కు అర్హులేనని తెలిపారు. కానీ ఇలాంటి ఆఫర్ చేసినట్లు మాత్రం ఆయన చెప్పలేదు. 'సంపాదించుకోవడానికి మా ప్లేయర్లకు హక్కు ఉంది. ఆస్ట్రేలియా కోసం మూడు ఫార్మాట్లలో అనేక అద్భుత ప్రదర్శన చేశారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగానే ఆటగాళ్ల విలువ కూడా పెరుగుతుంటుంది. కమిన్స్?, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్?లాంటి మూడు ఫార్మాట్ల ప్లేయర్లకు మంచి డిమాండ్ ఉంది' అని ఆయన అన్నారు.



# తండ్రైన సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ దంపతులు శుభవార్త చెప్పారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌కు ముంబై ఇండియన్స్‌కు చెందిన ఈ స్టార్ బ్యాటర్ తుదిజట్టు నుంచి పక్కకి తప్పుకోవడం పట్ల పెద్ద చర్చ జరిగింది. ఈ క్రమంలో ఆయన భార్య దేవిషా శెట్టిలకు పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ముంబై ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. తన కుటుంబ అవసరాల కోసం సూర్యకుమార్ రాబోయే మ్యాచ్ నుంచి వైదొలగినట్లు తెలియడంతో ఫ్యాన్స్‌కు క్లారిటీ వచ్చింది. సూర్యకుమార్ కెరీర్ పరంగా చెప్పాలంటే 2026 ఎంతో గొప్పగా సాగింది. ఆయన కెప్టెన్సీలో టీమ్ఇండియా జట్టు టీ20 ప్రపంచకప్ లో విజేతగా నిలవగా.. ఇప్పుడు ఆయన భార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆనందం రెట్టింపు అయ్యింది. మరోవైపు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సూర్యకుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసులో అతికష్టం మీద సాగుతోంది. 10 మ్యాచ్‌ల తర్వాత కేవలం ఆరు పాయింట్లతో పట్టికలో తొమ్మిదో స్థానంలో ముంబై ఇండియన్స్ నిలిచింది. ఈ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరాలంటే ఆడే ఇకపై లీగ్‌లో ఆడాల్సిన ప్రతి మ్యాచ్ తప్పక గెలవడంతో పాటు నెట్ రన్‌రేట్ కూడా మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉంది.అతని వ్యక్తిగత ఫామ్ ఏమాత్రం సంతృప్తికరంగా లేనప్పటికీ.. ఈ ఆటగాడికి 2026 ఏడాది అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఎందుకంటే, దాదాపు రెండు నెలల క్రితం మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి, అతను కెప్టెన్‌గా వ్యవహరించి భారత్‌కు 2026 టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను అందించాడు. ఐపీఎల్ 2026లో తిరిగి ఫామ్‌లోకి రావాలని సూర్యకుమార్ ఆశిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన 10 మ్యాచ్‌లలో అతను 19.50 సగటుతో, 145.52 స్ట్రైక్ రేట్‌తో కేవలం 195 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆరోగ్య సమస్యల కారణంగా రెండు మ్యాచ్‌లకు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా దూరమవ్వగా.. ఇప్పుడు సూర్య కుమార్ యాదవ్ కూడా ఆర్సీబీతో మ్యాచ్‌లో తప్పుకోవడంతో జట్టుకు జస్‌ప్రీత్ బుమ్రా లేదా రోహిత్ శర్మ కెప్టెన్సీ వ్యవహరించే అవకాశం ఉంది.




శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది.

# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

## తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్

టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

## 4న విడుదలకు రంగం సిద్ధం



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.



# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ

టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహిధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.








# అగధ టీజర్ విడుదల

కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్‌ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656